



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



కడప మహానాడుకు 19 కమిటీలు

9



## రేపు ఢిల్లీకి సీఎం

2

23న కేంద్ర మంత్రులతో సమావేశాలు

24న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌కు హాజరు

**నేడు చంద్రబాబు కుప్పం పర్యటన**

## ముత్తుకూరులో పారిశ్రామిక పార్క్

- ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం
- పంట గిట్టుబాటు ధరలపై మంత్రివర్గ ఉపసంఘం
- వ్యవసాయ దిగుబడులపైనా మంత్రుల సంఘం పర్యవేక్షణ
- ఎస్ఐపీబీ ఆమోదించిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఓకే
- రూ.30వేల కోట్ల పెట్టుబడులు.. 35వేల ఉద్యోగావకాశాలు
- శ్రీసిటీలో డైకిన్ విస్తరణకు అనుమతిస్తూ భూకేటాయింపు
- అమరావతిలో లా వర్శిటీ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం
- తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వోద్యోగం
- క్వాంటంపై ఐబీఎం, టీసీఎస్‌లతో ప్రభుత్వ ఒప్పందాలకు ఓకే
- మంత్రి మండలి నిర్ణయాలు వెల్లడించిన మంత్రి కొలుసు
- జిల్లాల పునర్విభజనపై వేగం పెంచాలని సీఎం ఆదేశం

ఏపీ రైతుకు ఎలాంటి కష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. సాగు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి... రైతుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఆర్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సుదీర్ఘంగా సాగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి ఆమోదించిన కీలక నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు.



2



5

ప్రభుత్వ పాఠశాలల నుంచీ

## ర్యాంకర్లుగా మెరవొచ్చు

మంత్రి లోకేష్‌తో సన్మానం ఊహించలేదన్న విద్యార్థులు

## అందరి చూపు ఏపీ వైపు!



3

- రాష్ట్రంలో విద్యా సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ
- ఈనాటి షైనింగ్ స్టార్లే రాష్ట్ర విద్యావ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు
- ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏడాదినుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ ఫలితాలపై ప్రకటనలు
- కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకోవాలి
- షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందన



## నేటినుంచి నెలపాటు 'యోగాంధ్ర'!

- అధికారులకు నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం
- 26 రోజుల కేలండర్‌ను రూపొందించాలని ఆదేశం

4

పేదలకు న్యాయం జరిగేలా

## 'ఫ్రీ హోల్డ్'పై నిర్ణయం

- గత ప్రభుత్వంలో అక్రమంగా 3 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్
- వాటిపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం
- రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి
- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కూలంకషంగా చర్చ
- 22 ఏ భూములు, సాదా బైనామాలు, నాలా రద్దుపై చర్చించిన ఉప సంఘం

7



చైతన్యరథం

# ముత్తుకూరులో పారిశ్రామిక పార్క్

- ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం
- పంట గిట్టుబాటు ధరలపై మంత్రివర్గ ఉపసంఘం
- వ్యవసాయ దిగుబడులపైనా మంత్రుల సంఘం పర్యవేక్షణ
- ఎస్ఐపీబీ ఆమోదించిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఓకే
- రూ.30వేల కోట్ల పెట్టుబడులు.. 35వేల ఉద్యోగావకాశాలు
- శ్రీసిటీలో డైకిన్ విస్తరణకు అనుమతిస్తూ భూకేటాయింపు
- అమరావతిలో లా వర్శిటీ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం
- తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వోద్యోగం
- క్వాంటంపై ఐబీఎం, టీసీఎస్‌లతో ప్రభుత్వ ఒప్పందాలకు ఓకే
- మంత్రి మండలి నిర్ణయాలు వెల్లడించిన మంత్రి కొలుసు
- జిల్లాల పునర్విభజనపై వేగం పెంచాలని సీఎం ఆదేశం



అమరావతి (చైతన్య రథం): ఏపీ రైతుకు ఎలాంటి కష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. సాగు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి... రైతుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఆర్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదానీ పవర్‌కు తాడిమర్రిలో 500 మెగావాట్లు, కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సుదీర్ఘంగా సాగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి ఆమోదించిన కీలక నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ ప్రాధాన్యతగా సాగిన కేబినెట్ భేటీలో –ఈ ఏడాది సాగు పరిస్థితులను అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం చూపాయన్నారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరకు, మామిడివంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి కారణాలను అధికారులు వివరించారు. అయితే, రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమావేశంలో 45 నిమిషాల పాటు వ్యవసాయ రంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై మంత్రులు చర్చించారు. లోతైన చర్చ అనంతరం వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ నిరంతరం పర్యవేక్షించనుంది. రైతులకు సాంత్వన చేకూరేలా.. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలుంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### మంత్రిమండలి ఆమోదించిన కీలకాంశాలు:

సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదించింది. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా అనంతపురం మారనుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. డైకిన్ ఎయిర్ కండిషన్ సంస్థ.. తన యూనిట్‌ను రూ.2475 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో విస్తరించనుందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా 5400 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపునకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి 500 ఎకరాలు భూమిని కేటాయించాలన్న మంత్రుల కమిటీ ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పింది. ఐటీ సెక్టార్, ఇండ్రస్ట్రియల్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోందని మంత్రి కొలుసు వివరించారు. రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాజెక్టులు నెలకొల్పేందుకు ప్రభుత్వం వద్దనున్న ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయతే టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటుచేసే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని, 20శాతం సీట్లు ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ ఉంటుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. ఇక విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకుగానూ స్టడీసెంటర్లు ఏర్పాటు చేసేందుకు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి అనుమతి ఇచ్చిందన్నారు. 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలనే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదించిందని, విశ్వవిద్యాలయ ప్రధాన కేంద్రాన్ని రాజ మహేంద్ర వరంలో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఓకే చెప్పిం దన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రేషన్ కార్డులలో పేరు చేర్చడం కోసం దాదాపు మూడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తుల్లో మార్పు చేర్పులలో ప్రస్తుతం కొన్ని సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేల మెట్రిక్ టన్నుల అక్రమ బియ్యాన్ని కూటమి ప్రభుత్వం సీజ్ చేసిందని మంత్రి పార్థసారథి వివరించారు.

ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతోపాటు ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదించింది.కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీకి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్, సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూకేటాయింపు చేసేందుకు ఆమోదం తెలిపింది. రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు, చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదించిందని మంత్రి కొలుసు వెల్లడించారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీసీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఓకే చేసింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదించిన 11 సంస్థల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ఈ 11 సంస్థలు రూ.30 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా 35 వేల ఉద్యోగాల కల్పన జరగనుంది.

జిల్లాల పునర్విభజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో చర్చించారు. ఎన్నికల సమయంలో జిల్లాల పునర్విభజనపై కూటమి ఇచ్చిన హామీలపై త్వరితగతిన నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. తెలుగుదేశం, జనసేన, భాజపా నేతలతో పాటు వివిధ సంఘాల వారిని భాగస్వాముల్ని చేసి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా, పోలవరం ముంపు మండలాలు, ప్రత్యేక జిల్లాల ఏర్పాటువంటి హామీలు అమలు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని కేబినెట్ చర్చలో చంద్రబాబు స్పష్టం చేశారు.

## నేడు సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు బుధవారం సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్నారు. కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా బుధవారం మధ్యాహ్నం అమ్మవారిని కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు దర్శించుకుంటారు. విజయవాడ విమానాశ్రయం నుంచి ఉదయం 10.40 గంటలకు బయలుదేరి బెంగళూరు విమానాశ్రయానికి, అక్కడ ఉండి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.30కి కుప్పం చేరుకుంటారు. జాతరలో పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్టుకు, సాయంత్రం 5 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి. తరువాత ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## స్ఫూర్తి ప్రదాత 'ఆంధ్రకేసరి'

**- ప్రకాశం పంతులుకి సీఎం చంద్రబాబు నివాళి**

అమరావతి(చైతన్యరథం):ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా వెలుగొంది 'ఆంధ్రకేసరి'గా కీర్తిప్రతిష్టలు పొందిన ఆ మహనీయుడు మనందరికి స్ఫూర్తిప్రదాత అనికొనియాడారు.మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రద ర్శనలో పాల్గొని బ్రిటీష్ తుపాకికి గుండెను ఎదురు చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేమన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగనిరతి అందరికీ ఆదర్శ వంత మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రకాశం పంతులు ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- మంత్రి నారా లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళుర్పించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రకాశం పంతులు అహర్నిశలు కృషిచేశారని కొనియాడారు. అన్యాయాన్ని ఎదురించడం, నిజాన్ని నిర్భయంగా చెప్పడం ఆయన నైజం. దేశ స్వాతంత్ర్యం కోసం తన లాయరు వృత్తిని తృణప్రాయంగా వదులుకున్నారు. స్వరాష్ట్ర సాధనలోనూ ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారు. ఆయన జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకం. ప్రకాశం పంతులు ఆశయ సాధన కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

**- 23న కేంద్ర మంత్రులతో సమావేశాలు**

**- 24న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో పాల్గొననున్న సీఎం**

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 22వ తేదీ ఢిల్లీ వెళుతున్నారు. 23వ తేదీ పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు. అదే విధంగా రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించి పలువురు పారిశ్రామిక వేత్తలతో కూడా భేటీ అవ్వనున్నారు. 24వ తేదీ ఉదయం 9.30గంటలకు ఢిల్లీలోని భారత్ మండపంలోజరిగే నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం పాల్గొంటారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమై అమరావతి చేరుకుంటారు.

## ఐసెట్ ఉత్తీర్ణులకు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి(చైతన్యరథం): ఏపీ ఐసెట్ (AP ICET)2025లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. ఐసెట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయని, ఇప్పుడు https://cets.apsche.ap.gov.in/ICET వెబ్‌సైట్ లోనూ, వాట్సాప్ గవర్నెన్స్ నం.9552300009లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పరీక్షలకు హాజరైన 34,131మంది విద్యార్థుల్లో 32,719 మంది(95.86%) అర్హత సాధించారన్నారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తు ఉజ్వలంగా వర్ధిల్లాలని ఆశిస్తూ మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# అందరి చూపు ఏపీ వైపు!

- రాష్ట్రంలో విద్యా సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ
- ఈనాటి షైనింగ్ స్టార్లే రాష్ట్ర విద్యావ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లు
- ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏడాదినుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ ఫలితాలపై ప్రకటనలు
- కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకోవాలి
- షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందన






అమరావతి (చైతన్యరథం): మేము చేపట్టిన సంస్కరణల కారణంగా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో అద్భుతాలు జరుగుతున్నాయి, దీనిపై దేశవ్యాప్తంగా చర్చసాగుతోంది, రాబోయే రోజుల్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 47 మంది విద్యార్థులను మంత్రి లోకేష్ సన్మానించారు. సన్మాన గ్రహీత విద్యార్థులకు గిఫ్ట్ హ్యాంపర్, శాలువా, మెడల్ బహూకరించారు. అంతే కాకుండా జాతీయ, అంతర్జాతీయస్థాయి స్ఫూర్తి ప్రదాతలు రచించిన 9 పుస్తకాలు.. బిల్ గేట్స్ (సోర్స్ కోడ్), థామస్ మాథ్యూస్ (రతన్ టాటా ఎ లైఫ్), ఎపిజె అబ్దుల్ కలాం (వింగ్స్ ఫైర్), ఇంద్రానూయి (మై లైఫ్ ఇన్ ఫుల్), శరణి పొంగూరు (మైండ్ సెట్ షిఫ్ట్), జాన్ క్లియర్ (అటమిక్ హ్యాబిట్స్), యండమూరి వీరేంద్రనాథ్ (విజయానికి 5మెట్లు), గుంటూరు శేషేంద్రశర్మ (ఆధునిక మహాభారతం), చాగంటి కోటేశ్వరరావు (వినదగునెవ్వరు చెప్పిన).. కూడా బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది, ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులు తలెత్తుకు తిరిగేలా చేశారని ప్రశంసించారు. ఎన్నికష్టాలు ఎదురైనా లక్ష్యసాధన కోసం జీవితంలో కసి, పట్టుదలతో ముందుకు సాగాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును చూసి విద్యార్థులు నేర్చుకోవాలి. ప్రజలకు సేవచేయాలన్న తపనతో ఆయన అహర్నిశలు కష్టపడుతుంటారని మంత్రి లోకేష్ చెప్పారు.

### సవాళ్లు ఎదురైనా సంస్కరణలు ముందుకే

అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. ప్రభుత్వ విద్యావ్యవస్థలో మార్పు తేవాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నాం. నేడు మీరు సాధించిన విజయాల వల్ల సమాజంలో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు స్కూళ్ల మాదిరి ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలపై పత్రికల్లో ప్రకటనలు ఇస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. కష్టతరమైన విద్యాశాఖను కావాలని సీఎం చంద్రబాబుని అడిగి తీసుకున్నా. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకుసాగాలి. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని భావించినపుడు 1985 తర్వాత తెలుగుదేశం పార్టీ గెలవని మంగళగిరిని ఎంపికచేసుకున్నా. 2019లో తొలి ప్రయత్నంలో ఓడిపోయాను. ఆ తర్వాత 2వ రోజు నుంచీ అయిదేళ్లపాటు కష్టపడి పనిచేసి గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో టాప్ – 3 మెజారిటీతో విజయం సాధించా. కష్టానికి ప్రత్యామ్నాయం లేదన్న విషయం విద్యార్థులంతా గ్రహింపులోకి తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

### ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు అండగా నిలుస్తాం

జీవితం అనేది నల్లేరుపై నడకకాదు. భగవంతుడు ఒక్కో కుటుంబానికి ఒక్కో పరీక్ష పెడతాడు. ఆ పరీక్షను ఎదుర్కోనే శక్తిని కూడా ఇస్తాడు. పరీక్షను సవాలుగా తీసుకుని అధిగమించే వారే విజేతలుగా నిలుస్తారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ విద్యలో ప్రారంభించిన సంస్కరణలను జూన్ నెలాఖరుకు పూర్తిచేస్తాం. బాలికావిద్యకు పెద్దపీట వేస్తూ విద్యావ్యవస్థలో మార్పులు తేవాలని నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే నిర్ణయించుకున్నా. అధికారంలోకి వచ్చాక మహిళలను గౌరవిస్తూ పాఠ్యపుస్తకాల్లో ఇంటిపనుల చిత్రాలను స్త్రీ, పురుషులకు చెరో సగం కేటాయించాం. తల్లిదండ్రులు కలలు నెరవేర్చడానికి విద్యార్థులు కష్టపడటంతో ఇష్టపడి చదవాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాం. అందువల్లే ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు వచ్చాయి. ఉన్నత విద్యలో పూర్తి ఫీజు రీ యింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్నిరకాలుగా అండగా నిలుస్తాం. ఇప్పుడు మీరు సాధించిన విజయాలు చూసి తర్వాత బ్యాచ్ విద్యార్థులు స్ఫూర్తి పొందాలి. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కన్నా తక్కువకాదనేందుకు మీరు సాధించిన ఫలితాలే నిదర్శనం. వందరోజుల యాక్షన్ ప్లాన్‌తో మంచి ఫలితాలు సాధించిన అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

### పేదరికం నుంచి బయటపడేసే ఆయుధం విద్య!

విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... ఈ రోజు అద్భుత విజయాలు సాధించిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను చూస్తుంటే రెండు కళ్లు సరిపోవడం లేదన్నారు. మంత్రి లోకేష్‌కు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులంటే అమితమైన ప్రేమ. విద్య అనేది పేదరికం నుంచి బయటపడేసే బలమైన ఆయుధం. సమాజంలోని జటిల సమస్యల పరిష్కారం విద్యద్వారా మాత్రమే సాధ్యం. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సాధించిన ఈ విజయాలు భవిష్యత్ బ్యాచ్‌లకు స్ఫూర్తినిస్తాయి. మీ నుంచి సునితా విలియమ్స్, సుందర్ పిచాయ్, అబ్దుల్ కలామ్ వంటి మేధావులు రావాలి. జూనియర్లను ప్రోత్సహించి ప్రభుత్వ బడులు ప్రైవేటుకు తక్కువకాదని చాటిచెప్పాలని కోరారు.

పాఠశాల విద్యశాఖ కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ... ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన విజయాలు వారి భవిష్యత్తుకు నిచ్చెనమెట్లుగా పేర్కొన్నారు. మీలో చాలామంది ఐఎఎస్ కావాలని తమ మనోగతాన్ని వ్యక్తం చేయడం ఆనందంగా ఉంది. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఇదొక ప్లాట్ ఫాం లాంటిది. వచ్చేఏడాది టాప్ –20లో అత్యధికులు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉండేలా కృషిచేస్తాం. డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తిచేసి వందరోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు.

### డ్రీమ్ వాల్ పై విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలు

ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో తమ లక్ష్యాన్ని వివరిస్తూ డ్రీమ్ వాల్ పై మనోగతాన్ని తెలియజేశారు. ఐఎఎస్ అయి దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలని భావిస్తున్నట్లు చంద్రకళ, సమీర, సుచరిత, అక్షిత, సాయిరామ్, కీర్తిక, డ్రీమ్ వాల్‌పై తమ మనోభావాలను వెల్లడించగా, అనంతపురానికి చెందిన లక్ష్మీనరసింహారెడ్డి ఏరోనాటికల్ ఇంజినీర్ కావాలన్నది తమ లక్ష్యంగా వాల్ పై రాశాడు. డేటా సైంటిస్ట్ కావాలని ఉందని తిరుపతికి చెందిన అనీష్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలని ఉందని దాక్షిణ్య (అనంతపురం), దివ్యశ్రీ (బాపట్ల), డాక్టర్ అయి పేదలకు సేవచేస్తామని హర్షిత (శ్రీకాకుళం), ఆశాజ్యోతి (అనకాపల్లి), ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కావాలని ఉందని సంతోష్ (చీరాల) రాశారు.

ఆ తర్వాత గ్రాటిట్యూడ్ వాల్‌పై జీవితంలో తమ ఉన్నతికి కృషిచేసిన తల్లిదండ్రులు, టీచర్ల పేర్లను లిఖించారు. విలువలపై అవగాహన పెంపొందించే వాల్యూస్ జంగా బ్లాక్ ద్వారా జీవితంలో తమ ప్రాధాన్యతలను వ్యక్తీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఏపీడీ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# అసెంబ్లీలో ప్రశ్నలకు బాగా సన్నద్ధం కావాలి

- స్కూల్ డేస్‌లో నేను లాస్ట్ బెంచ్, అల్లరి బ్యాచ్
- చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి
- ఇష్టమైన కొటేషన్.. డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్
- విద్యార్థుల సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలు



అమరావతి: (చైతన్యరథం): షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. మీకు స్కూలులో పరీక్షలు కష్టంగా ఉండేవా, అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలు కష్టమా అని చీరాలకు చెందిన సంతోష్ ప్రశ్నించగా, పరీక్షలు రాయడం, అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం రెండూ కష్టమైనవే. అయితే అసెంబ్లీ ప్రశ్నలను ఎదుర్కోవడం పూర్తిగా భిన్నమైనది. ప్రతిపక్షం సభలో లేకపోయినప్పటికీ అధికారపక్షం సభ్యులు ప్రతిపక్షం కంటే కష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారని మంత్రి లోకేష్ చమత్కరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిరోజూ తనకు మూడు ప్రశ్నలు వచ్చాయని, వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ డేస్‌లో నేను లాస్ట్ బెంచి అని, తమది అల్లరి బ్యాచ్ అని సరదాగా సమాధానమిచ్చారు. మీకు ఇష్టమైన కొటేషన్ ఏమిటని ఒక విద్యార్థి ప్రశ్నించగా సీఎం చంద్రబాబు చెప్పే "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు ఎచీవ్" అనే కోట్ తమకు ఇష్టమైనదని చెప్పారు.

రాజకీయాల్లో ఎవరి నుంచి స్ఫూర్తి పొందారని మరో విద్యార్థి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ... ఓటమి తర్వాత 2005లో చంద్రబాబుతో హైదరాబాద్‌లో ఓ ఫంక్షన్‌కి వెళ్లాను...ఆయనను చూడగానే గౌరవసూచకంగా అక్కడ ఉన్న 5వేలమంది లేచినిలబడ్డారు. రాజకీయాల్లో మంచిచేస్తే ప్రజల్లో గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుసుకున్నా. ఆనాడే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. మీరు అదృష్టాన్ని నమ్ముతారా, హార్డ్ వర్క్‌ను నమ్ముతారా అన్న ఓ విద్యార్థి ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ... జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే కష్టపడి పనిచేయడం ఒక్కటే మార్గం, కష్టానికి ప్రత్యామ్నాయం లేదు, ఈ విషయంలో నేను చంద్రబాబునాయుడు, నరేంద్రమోదీ ద్వారా ప్రేరణ పొందాను. 226 రోజుల యువగళం పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నానని చెప్పారు.

## ప్యాసివ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు

ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల నుంచి మంత్రి లోకేష్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. శ్రీకాకుళానికి చెందిన రౌతు హారిక మాట్లాడుతూ... వందరోజుల యాక్షన్ ప్లాన్ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని తెలిపింది. కేవలం విద్యాభ్యాసం మాత్రమే కాకుండా లైబ్రరీకి, ప్రాక్టికల్ లెర్నింగ్‌కు సమయం కేటాయించాలని కోరింది. దీనికి లోకేష్ సమాధానమిస్తూ... దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించాం, ప్యాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు తేవాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన పావని మాట్లాడుతూ... తమ గ్రామంలో రోడ్డు సరిగా లేదని.. టీచర్లు, విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా, వెంటనే రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. తమ స్కూలులో లైబ్రరీ, ల్యాబ్, ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలని కూడా ఆమె కోరింది. సాత్విక అనే విద్యార్థిని మాట్లాడుతూ... తాము మంచి మార్కులు సాధించడానికి డిజిటల్ క్లాస్ రూమ్స్ బాగా ఉపయోగపడ్డాయని తెలిపింది. ఒకేషనల్ విద్యార్థులకు ల్యాబ్ ఫెసిలిటీస్ పెంచాలని కోరింది. అనంతపురం జిల్లా అమరాపురానికి చెందిన అక్షిత మాట్లాడుతూ... కెజిబివి స్కూళ్లలో అమలుచేస్తున్న పంచతంత్ర విధానం బాగుందని తెలిపింది. సౌకర్యాలు మెరుగుపర్చి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేసింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు అందించే వెజిటబుల్ బిర్యానీతో పాటు రాగిజావ సరిగా ఉండటం లేదని పలువురు విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు.



# నేటి నుంచి నెల రోజులు 'యోగాంధ్ర'!

- అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు
- విశాఖలో 5 లక్షల మందితో నిర్వహణ
- 26 జిల్లాల్లో 26 రోజుల పాటు యోగాభ్యసన కార్యక్రమాలు
- రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది భాగస్వామ్యం అయ్యేలా చూడాలి
- సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి
- అధికారులకు నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం
- 26 రోజుల కేలండర్‌ను రూపొందించాలని ఆదేశం



ఉండవల్లి (చైతన్యరథం): విశాఖలో వచ్చే నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంగళవారం మంత్రుల బృందం సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ మనసుకు దగ్గరైన కార్యక్రమం యోగా అన్నారు. రాష్ట్రాభివృద్ధికి మోదీ ఎంతగానో అండగా నిలుస్తున్నారు. విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం రాష్ట్రానికి దక్కింది. అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలి. బుధవారం నుంచి నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు జరగనున్నాయి. ఇందుకు మొదటి మూడు రోజులు ప్రజలను సన్నద్ధం చేయాలని సూచించారు.

## 26 జిల్లాల్లో 26 రోజుల పాటు రోజుకో జిల్లాలో వినూత్న యోగాభ్యసన కార్యక్రమం

యోగాంధ్రలో భాగంగా 26 జిల్లాల్లో 26 రోజుల పాటు రాష్ట్ర కార్యక్రమం కింద రోజుకోజిల్లాలో 5వేల మందితో వినూత్నంగా యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. ఇందులో యువత, మహిళలు, సీనియర్ సిటిజన్స్, పోలీసులు, దివ్యాంగులు, ఉద్యోగులు వంటి వివిధ విభాగాలను భాగస్వామ్యం చేయాలి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే వారికి ధృవపత్రాలు ఇవ్వాలి. 26 జిల్లాల్లో 26 రోజుల పాటు జరిగే యోగా కార్యక్రమాలపై కేలండర్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రిటీలను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రధాన పట్టణాలు, నగరాల్లో యోగాభ్యసన కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో వెయ్యి మందితో యోగా డే నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది భాగస్వామ్యం..

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అధికారులకు మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా యోగా దినోత్సవంలో పాల్గొనే వారి నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి.

ప్రజలను సంసిద్ధం చేయాలి. విశాఖలో 5 లక్షల మందితో అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రుల బృందం ఆదేశించింది. యోగాపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, సోషల్ మీడియా క్యాంపెయిన్ చేపట్టాలని సూచించింది. యోగాంధ్ర లోగోపైనా సమావేశంలో చర్చించారు. విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, యోగా డే నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు అజయ్ జైన్, శశిభూషణ్, ముకేష్ కుమార్ మీనా, సురేష్ కుమార్, కోన శశిధర్, వినయ్ చంద్, వీరపాండ్యన్, హిమాంశు శుక్లా, దినేష్ కుమార్, ప్రకాష్ జైన్, విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ప్రభుత్వ పాఠశాలల నుంచీ

# ర్యాంకర్లుగా మెరవొచ్చు

- ఇక్కడ కూడా క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని రుజువైంది
- టెన్త్ పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో సత్ఫలితాలు
- మంత్రి నారా లోకేష్‌తో సన్మానం ఊహించలేదు
- ఇలాంటి మెడల్స్ ఎన్నో అందుకోవాలి
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత, రుచి పెరిగాయి
- షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమంలో విద్యార్థుల స్పందన



ఉండవల్లి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని కూడా ర్యాంకర్లు అవ్వొచ్చని, ఇక్కడ కూడా క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని రుజువైందని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్-2025 పేరుతో ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు.

### 1. మా తర్వాతి తరాలు స్ఫూర్తిపొందుతారు

అంగడి పావని చంద్రిక, విద్యార్థిని
మార్కులు:598/600
పాఠశాల:జడ్పీ హైస్కూల్, ఒప్పిచర్ల
కారంపూడి మండలం, పల్నాడు జిల్లా

మాకు చాలా గర్వంగా ఉంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మమల్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సన్మానిస్తారని అసలు ఊహించలేదు. గతంలో కంటే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పెరిగింది, రుచి కూడా బాగుంది. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి. గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాలను పూర్తిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 598 మార్కులు రావడం పట్ల మా తల్లిదండ్రులు గర్వంగా భావిస్తున్నారు. మంత్రి లోకేష్ ప్రోత్సాహం వల్ల తర్వాతి తరాల పిల్లలు స్ఫూర్తి పొందుతారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని మా మార్కుల ద్వారా రుజువైంది. ఉపాధ్యాయులు మాకు బాగా చదువు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని కూడా ర్యాంకర్లు అవొచ్చు. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.



### 2. ఇలాంటి మెడల్స్ ఎన్నో అందుకోవాలి

కంచరాన జ్యోషిత, విద్యార్థిని
మార్కులు:597/600
పాఠశాల:జడ్పీ హైస్కూల్, హరిపురం
మందస మండలం, శ్రీకాకుళం జిల్లా

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మెడల్ అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐఐటీ స్థాయిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు.

న్ని సబ్జెక్టుల్లో బోధన బాగుంది. ఇలాంటివి మరెన్నో సాధించాలి. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చాలా మార్పులు వచ్చాయి. టీచింగ్ కూడా బాగుంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగిని కావాలనేది నా లక్ష్యం. యూపీఎస్సీ సాధించి ప్రజలకు సేవ చేస్తా.



### 3. మంత్రి లోకేష్‌తో సన్మానం అసలు ఊహించలేదు

షేక్ సమీర, విద్యార్థిని
మార్కులు:596/600
పాఠశాల:జడ్పీ గర్ల్స్ హైస్కూల్, మాచర్ల
పల్నాడు జిల్లా

మాకు చాలా ఉద్వేగభరితంగా, ఆనందంగా ఉంది. మా నాన్న ఎలక్ట్రీషియన్. మేం ముగ్గురం అక్కాచెల్లెళ్లం. నా ఇద్దరు చెల్లెళ్లు ప్రభుత్వ పాఠశాల లోనే చదువుతున్నారు. పాఠశాలల్లో డొక్కా సీతమ్మ



మధ్యాహ్న భోజన పథకం చాలా మెరుగయింది. టేస్ట్, క్వాలిటీ పెరిగాయి. గతంలో కంటే ఆహారం సరిపడ నంతగా పెడుతున్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ వచ్చిన తర్వాత స్టడీ మెటీరియల్ అందించారు.

ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌కు ముందు జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించడం చాలా ఉపయోగపడింది. ఎలా చదవాలో చెప్పారు. లోకేష్‌తో సన్మానం అందుకుంటానని అసలు ఊహించలేదు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే పల్నాడు జిల్లాలో అత్యధికంగా 598 మార్కులు వచ్చాయి. మా ఎమ్మెల్యే జిల్లా ఫస్ట్, సెకెండ్ వచ్చిన వారికి లక్ష రూపాయల నగదు బహుమతి అందించారు. మా మార్కులు పట్ల ఎంతో ఆనందించారు. ఇంటర్‌లో ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం. ఐఏఎస్ అయిన తర్వాత పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తా. రైతులకు సహాయం చేస్తా. పర్యావరణాన్ని కాపాడతా. వెనుకబడిన పల్నాడు జిల్లా అభివృద్ధికి కృషిచేస్తా.



### 4. టెన్త్ పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో సత్ఫలితాలు

కనితి కిషోర్, దివ్యాంగ విద్యార్థి
మార్కులు:487/500
పాఠశాల:జడ్పీ హైస్కూల్, హుకుంపేట, రాజమండ్రి
తూర్పుగోదావరి జిల్లా

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి మంత్రి లోకేష్‌తో అభినందనలు పొందడం చాలా ఆనందంగా ఉంది. మంత్రిని ఇలా కలవడం వండర్ ఫుల్ ప్రోగ్రామ్. పదో తరగతి పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను ఇచ్చింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు. అంగవైకల్యం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించాలని చెప్పారు. ఐఎఫ్‌పీ ప్యానల్స్, మంచి లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ బాగుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బాగుంది. గతంలో కంటే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద అందించే కిట్లు నాణ్యతగా ఉన్నాయి. వీటిపై ఎలాంటి పార్టీ గుర్తులు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టడం వండర్ ఫుల్ డెసిషన్. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పదో తరగతి విద్యార్థులకు నవంబర్ 18 నుంచి మార్చి 10 వరకు రివిజన్ టెస్ట్ నిర్వహించారు. మార్చి 3 నుంచి 13 వరకు గ్రాండ్ టెస్ట్ లు జరిగాయి.

గతంలో ప్రీ ఫైనల్ తర్వాత బోర్డు పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడు ప్రీ ఫైనల్ కు ముందు గ్రాండ్ టెస్ట్ పెట్టడం వల్ల మాలో భయం పోయింది. చాలా హెల్ప్ ఫుల్ అయింది. ఈ ఏడాది నుంచి ఎన్‌సీఈఆర్టీ సిలబస్ కావడంతో గ్రాండ్ టెస్ట్‌ల వల్ల పరీక్షలంటే భయం పోయింది. ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు స్టడీ అవర్స్ పెట్టారు. దివ్యాంగ విద్యార్థులు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని, అందరిలానే మనం అనేది నా సలహా. పేదలకు అన్నివిధాల అండగా నిలబడేందుకు భవిష్యత్ లో ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.

### 5. చాలా ఆనందంగా ఉంది


అంగడి సంధ్య
విద్యార్థిని పావని చంద్రిక తల్లి

మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మా పాప సత్కారం పొందడం చాలా ఆనందంగా ఉంది. చిన్నప్పటి నుంచి కష్టపడి చదివేది. ఉదయం 4 గం.లకే నిద్ర లేస్తుంది. ఆరోగ్యం బాగాలేకపోయినా పాఠశాలకు వెళ్లేది. ఉపాధ్యాయులు సబ్జెక్టుల్లోని అనుమానాలను నివృత్తి చేసేవారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ బాగా ఉపయోగపడింది. ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ టాలెంట్ టెస్ట్‌ల్లో కూడా ప్రథమస్థానంలో నిలిచేది. ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు.




ANDHRA PRADESH'S GOVERNMENT SCHOOLS
ACHIEVE STELLAR RESULTS






















GRATITUDE WALL

## పేదలకు న్యాయం జరిగేలా

# ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం

- గత ప్రభుత్వంలో అక్రమంగా 3 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్
- వాటిపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం
- రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి
- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కూలంకషంగా చర్చ
- 22 ఏ భూములు, సాదా బైనామాలు, నాలా రద్దుపై చర్చించిన ఉప సంఘం



అమరావతి (చైతన్యరథం): పేదలకు న్యాయం జరిగేలా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూ పరిపాలనలో సంస్కరణల పై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం వెలగపూడిలోని సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన మంగళవారం భేటీ అయింది. ఉప సంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, పీ నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూక్, టీజే భరత్ సమావేశానికి హాజరయ్యారు. ఫ్రీ హోల్డ్ భూములు, 22 ఏ నుండి భూముల తొలగింపు, నాలా రద్దు, సాదా బైనామా, తదితర అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఫ్రీ హోల్డ్ భూములను 10 కేటగిరీలుగా విభజించగా 8 కేటగిరీలకు మంత్రి వర్గ ఉపసంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సమావేశం అనంతరం మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ దాదాపు 3 లక్షల ఎకరాల భూములు పూర్తిగా నిబంధలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తన అనుయాయులకు ఫ్రీ హోల్డ్ చేసిందన్నారు. ఈ భూములపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలో సీఎం చంద్రబాబు నాయుడితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఒక వేళ చట్టవిరుద్ధంగా పేదల భూములను ఫ్రీ హోల్డ్ చేస్తే, అటువంటి భూములను మళ్లీ ఆ పేదలకే అసైన్ చేస్తాం. మళ్లీ 20 ఏళ్ల తర్వాతనే ఆ భూములు ఫ్రీ హోల్డ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. 22 ఏ నుండి భూముల తొలగింపునకు సంబంధించి మేమిచ్చిన మార్గదర్శకాల మేరకు కలెక్టర్లు పని చేస్తున్నారా లేదా అనే అంశంపై మంత్రి వర్గ ఉపసంఘం చర్చించింది. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా కొన్ని భూములను 22ఏ లో పెట్టారు. కొన్ని భూములను వారి అనుయాయుల ప్రయోజనం కోసం 22 ఏ నుండి తొలగించారు. వీటన్నింటని పరిశీలించి నిజమైన భూయజమానికి, పేదలకు నష్టం జరక్కుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించాం. ఇక నుండి కొత్తగా భూములను 22ఏ లో పెట్టాలంటే ఎవరికీ అన్యాయం జరగక్కుండా ఒక విధానాన్ని రూపొందించాం. సీఎం చంద్రబాబు అనుమతి తీసుకున్న తర్వాత దాన్ని అమల్లోకి తేస్తాం. నాలా చట్టం రద్దు పైన కూడా కూలంకుషంగా చర్చించాం. సూత్రప్రాయంగా సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు నాలా రద్దుకు ఓకే చెప్పాం. అయితే వాగులు, వంకలు, చెరువుల్లో కట్టడాలు నిర్మించి వర్షాలు, వరదలకు అవి మునిగిపోయే పరిస్థితి రానీయకుండా చూసేందుకు ఏఏ నిబంధనలు పెట్టాలనే దానిపై చర్చించాం. ఇక ఎప్పటి నుండో సమస్యగా ఉన్న సాదా బైనామాలపై కూడా ఒక నిర్ణయం తీసుకున్నాం. సాదా బైనామాలను ల్యాండ్ రికార్డులుగా మార్చుకునేందుకు ఉన్న గడువును 2024 నుండి 2027 వరకు పొడిగించాం. ల్యాండ్ రికార్డులన్నింటినీ ప్యూరిఫై చేసేలా రీ సర్వే సాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. మరోసారి మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై భూపరిపాలనలో ఇతర అంశాలకు సంబంధించి తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చిస్తుందని మంత్రి అనగాని తెలిపారు.

# చరిత్రలో నిలిచేలా మసులా బీచ్ ఫెస్టివల్



- పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పించాలి
- రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు
- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ చర్చ

అమరావతి (చైతన్యరథం): మచిలీపట్నం చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 6-8 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాలకు లక్షల సంఖ్యలో సందర్శకులకు తరలివచ్చే అవకాశం ఉన్నందున రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్‌కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధ్యం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై కొన్ని సూచనలు అందించారు. మసులా ఫెస్టివల్‌కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు...

## ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం

**- మంత్రి డోలా నివాళి**

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి తెలుగు ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఘనంగా నివాళులర్పించారు. ధైర్య సాహసాలకు మారుపేరు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు అని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశం కోసం చెరసాలలకు చిరునవ్వులతో వెళ్లిన వ్యక్తి ప్రకాశం పంతులు అని గుర్తు చేసుకున్నారు.

నాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి రెవెన్యూ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ముఖ్యమంత్రిగా కేవలం 13 నెలల తన పాలనా కాలంలో 14 సాగునీటి ప్రాజెక్టులు స్థాపించారన్నారు. ఆ మహనీయుడు ప్రకాశం జిల్లా వాసికావడం ఎంతో గర్వించదగ్గ విషయమని మంత్రి డోలా పేర్కొన్నారు.

## శాప్ ఛైర్మన్‌ను కలిసిన

# స్కేటింగ్ క్రీడాకారులు



విజయవాడ (చైతన్యరథం): విశాఖకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు సబ్బవరపు శంకర, బొల్లింకొల కార్తీక శరణ్యలు మంగళవారం విజయవాడలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి స్కేటింగ్‌లో వారు సాధించిన విజయాలను వివరించారు. కొరియా దేశంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరగనున్న 20వ ఏషియన్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందించి అత్యధిక పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దోచుకోవడమే ధ్యేయం..

# అభివృద్ధిపై అంతులేని నిర్లక్ష్యం

- వైసీపీ పాలనలో కనీసం మరమ్మతులకూ నోచని రోడ్లు
- జగన్ రెడ్డి హయాంలో అధ్వాన్న రోడ్లపై లక్షా 15 వేల ప్రమాదాలు
- 43 వేల మంది ప్రాణాలు కోల్పోయారు
- నేడు కూటమి ప్రభుత్వంలో రహదారులకు నూతన కళ
- రాష్ట్రం బాగుండాలంటే దుష్టశక్తులను ప్రజలే అడ్డుకోవాలి
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం రోడ్లకు మరమ్మతులు చేసిన పాపాన పోలేదని.. దాంతో లక్షా 15 వేల రోడ్డు ప్రమాదాలు జరిగి 43 వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య విమర్శించారు. వ్యవస్థలను సర్వనాశనం చేసి దోచుకోవడం దాచుకోవడం తప్ప నాటి పాలకులు ప్రజలకోసం చేసింది ఏమీ లేదని మండి పడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనంద్ సూర్య మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ పాలనలో రహదారుల నిర్వహణ పూర్తి అధ్వాన్నంగా మారిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రోడ్లకోసం రూ.500 కోట్లు కేటాయించినా ఖర్చు చేసింది కేవలం రూ.10 కోట్లు మాత్రమే. 2014-19 మధ్య కాలంలో 26 వేల కి.మీ. సీసీ రహదారులు, 22 వేల కి.మీ. బీటీ రహదారులను సీఎం చంద్రబాబు నిర్మించారు. సుమారు 6 వేల కి.మీ. రాష్ట్ర, జాతీయ రహదారులు నిర్మించారు. రూ.36 వేల కోట్లతో మరో 5 జాతీయ రహదారుల అభివృద్ధికి అంచనాలు రూపొందించారు. మరో 8 వేల సీసీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 6,534 కి.మీ. మేర కొత్త రహదారుల నిర్మాణం, 624 కి.మీ. పాత రోడ్లు బాగు చేసేందుకు ఏఐఐబీతో ఒప్పందం చేసుకున్నారు. ఇందుకు అవసరమయిన రూ.4944 కోట్లలో 70 శాతం రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ అంగీకరించింది. 2019-24 మధ్య అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రహదారుల నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశాడు. 30 శాతం రాష్ట్ర వాటా ఇవ్వకుండా మూర్ఖపు ఆలోచనతో ఒప్పందాన్ని రద్దు చేశాడు. అటు అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ వేని ఆపేశాడు. అమరావతి రింగ్ రోడ్ పనుల్ని నిలిపివేశాడు. ఇలా రాష్ట్ర ప్రగతికి గత టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్రతి పనినీ అడ్డుకున్నాడు. ధ్వంసం చేశాడు. సుమారు 30 వేల కి.మీ. రహదారులు రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్నా పట్టించు కోలేదని ఆనంద్ సూర్య దుయ్యబట్టారు.

### చంద్రబాబు అధికారంలోకి రాగానే..

ఈ పరిస్థితుల్లో 2024లో అధికారంలోకి రాగానే గుంతలమయమైన రహదారులపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం దృష్టి పెట్టింది. సంక్రాంతి పండుగకు ఊళ్లకు వచ్చే ప్రతి బిడ్డకు నూతన రహదారులు స్వాగతం పలకాలనే సంకల్పంతో రహదారుల మరమ్మతులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఒక పండుగలా "గుంతల రహిత



రహదారులు" కార్యక్రమం చేపట్టి తనే స్వయంగా అనకాపల్లిలో ప్రారంభించారు. రాష్ట్రంలో మొత్తం దెబ్బతిన్న రాష్ట్ర, గ్రామీణ రహదారులకు మరమ్మతులు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి రూ.861 కోట్లు ఖర్చు చేసి 20,058 కి.మీ. మేర గుంతలమయమైన రహదారులను బాగు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.55 వేల కోట్లతో 2,376 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే 652 కి.మీ. జాతీయ రహదారి పనులు పూర్తి చేశారు. 2,640 చోట్ల శిథిలమైన వంతెనలకు, కల్వర్టులకు రూ.5,460 కోట్లతో పనులు చేపట్టారు. రాష్ట్రంలో 14 జాతీయ రహదారులకు కేంద్రం రూ.4,744 కోట్లు ఆమోదం తెలిపేలా చంద్రబాబు కృషి చేశారు. మచిలీపట్నం-విజయవాడ రోడ్డును 6 వరుసల రహదారిగా విస్తరించనున్నారు. తద్వారా బందర్ పోర్ట్ నుంచి సరకు రవాణాతో రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తుంది. ఎన్నో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. చంద్రబాబు కృషి వల్ల హైదరాబాద్ - అమరావతి మధ్య గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే విజయవాడ - ఖమ్మం మధ్య జాతీయ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. జగన్ హయాంలో నిలిచిపోయిన అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు సంబంధించి డీపీఆర్ సిద్ధమైంది. ప్రజా రాజధాని అమరావతి చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం సమ్మతితో శ్రీకారం చుట్టాం. ప్రజా రాజధానిలో జరుగుతున్న పనులు చూసి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు తరలివస్తున్నారు. భారతమాల కింద రాష్ట్రంలో 7 నేషనల్ హైవేలకు సంబంధించి రూ.6,280 కోట్లతో పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 10,200 వేల కి.మీ. రాష్ట్ర రహదారుల నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం రూ.3,296 కోట్లతో 1,307 కి.మీ. రహదారి పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రగతికి సోపానాలైన రహదారుల నిర్మాణానికి బడ్జెట్ లో రూ.8,700 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలో ఉన్న ఎయిర్ పోర్ట్‌లు, పోర్ట్ లు, పరిశ్రమలకు మంచి కనెక్టివిటీతో ఉండే రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. నందనవనంలా ఏపీని ఉంచుకోవాలనుకున్నప్పుడు దుష్ట పార్టీలను అడ్డుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంది. అటువంటి వ్యక్తులను ముందుకు రానీయకుండా తుంగలో తొక్కాలి. ఏ వ్యవస్థను జగన్ రెడ్డి పట్టించుకోలేదు. అభివృద్ధిని, ప్రజలను అసలు పట్టించుకోలేదు. అటువంటి దుర్మార్గపు వ్యక్తులను నిలువరించడం మనందరికి కర్తవ్యం. రాష్ట్రం కోసం నిత్యం తపించే కృషీవలుడు సీఎం చంద్రబాబుతోనే సువర్ణాంధ్ర సాధ్యమనే విషయం ప్రజలు గ్రహించాలని ఆనంద్ సూర్య విజ్ఞప్తి చేశారు.

# వివిధ మోసాలపై వెల్లువెత్తిన అర్జీలు



- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చిన బాధితులు
- అర్జీలు స్వీకరించిన మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ

అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వాటిని పరిష్కరించాలంటూ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తారు. మంగళవారం జరిగిన గ్రీవెన్స్‌లో అర్జీదారుల నుంచి మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) లిమిటెడ్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా గురజాల మండలానికి చెందిన ఓ వివాహిత గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఫేస్ బుక్ ద్వారా పరిచయమైన జూటూరుకు చెందిన రంగమోహన్ రెడ్డి అనే వ్యక్తి తనను నమ్మించి పెళ్లిచేసుకొని శారీరకంగా వాడుకొని తన దగ్గర రూ. 8 లక్షలు డబ్బులు తీసుకొని.. కాపురానికి తీసుకెళ్లకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా.. కులం పేరుతో దూషిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అతని కుటుంబ సభ్యులు తనను చంపుతామని బెదిరిస్తున్నారని... దయచేసి పోలీసులు తనకు న్యాయం చేసేలా చూడాలని వేడుకున్నారు.

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం కోటపల్లి గ్రామానికి చెందిన పుండు జోతా జయచంద్ర విజ్ఞప్తి చేస్తూ..యస్ మల్లంగ్ షా,పఠాన్ మౌలాల, మునేంద్ర అనే వ్యక్తులు వారిది కాని పొలాన్ని వారిదేనని నమ్మించి.. తమకు అమ్మి రూ.40లక్షలకు పైగా డబ్బులు తీసుకొని మోసం చేశారని ఫిర్యాదు చేశారు. తనను మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి డబ్బులు ఇప్పించివారిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

పల్నాడు జిల్లా గురజాలకు చెందిన కడియం కోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బంధువైన పిన్నెల్లి హనిమిరెడ్డి మరి కొందరు కలిసి తన తండ్రి పేరుమీద ఉన్న భూమిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై అనేక సార్లు కలెక్టర్ ఆఫీసులో అర్జీలు ఇచ్చినా పట్టించు కోలేదని... దయ చేసి విచారించి అధికారులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం నరసింహా రావు పాలెం, గుడిపాడు గ్రామానికి చెందిన ప్రజలు, రైతులు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని కోఆపరేటివ్ సొసైటీలో గత ప్రభుత్వంలో ఎన్నో అవ కతవకలు జరిగాయని..వాటిని విచారించి దుర్వినియో గం అయిన నిధులను రికవరీ చేయాలని కోరారు.

శ్రీకాకుళం జిల్లాకు చెందిన డ్వాక్రా సంఘాల సమాఖ్య సభ్యులు విజ్ఞప్తి చేస్తూ.. జిల్లాలో డ్వాక్రా గ్రూపులకు రుణాల మంజూరులో గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయని.. అప్పటి ఎస్‌బీఐ అధికారి, అతని అనుచరులు కలిసి సంఘాలకు తెలి యకుండా లోన్లు పెట్టి డబ్బులు కొట్టేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయం పేపర్లలో రావడంతో సభ్యులు ఆందోళన చెందుతున్నారని.. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన రామ్‌సింగ్ కృష్ణవేణి విజ్ఞప్తిచేస్తూ.. మహిళా మండలిలో పనిచేస్తా నని నమ్మించి, అప్పుల్లో ఉన్న తన అల్లుడికి సాయం చేస్తానని చెప్పి ఒక మహిళ తమవద్ద రూ.4,00,000 తీసుకొని మోసం చేసిందని.. ఆమెపై చర్యలు తీసు కుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# కడప మహానాడుకు 19 కమిటీలు

అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది కడపలో అత్యంత ఘనంగా తలపెట్టిన మహానాడు నిర్వాహణకు 19 కమిటీలను తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈ కమిటీలను మంగళవారం ప్రకటించారు. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీలను ఏర్పాటు చేశారు. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ.. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు.

పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో తీర్మానాలు, మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో వసతి ఏర్పాటు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో 10 నుంచి 20 మంది నేతలకు చోటు కల్పించారు. కడప వేదికగా ఈనెల 27, 28, 29 తేదీల్లో 'మహానాడు' నిర్వహించనున్న విషయం తెలిసిందే.

## ఆహ్వాన కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | పల్లా శ్రీనివాసరావు | రాష్ట్ర పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్యే | కన్వీనర్ |
| 2 | బక్కని నరసింహులు | పొలిట్ బ్యూరో సభ్యులు (తెలంగాణ) | కన్వీనర్ |

## సమన్వయ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | నారా లోకేష్ | మంత్రివర్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | పల్లా శ్రీనివాసరావు | రాష్ట్ర పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 3 | కింజరాపు అచ్చెన్నాయుడు | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | పయ్యావుల కేశవ్ | మంత్రివర్యులు | సభ్యులు |
| 5 | అనగాని సత్య ప్రసాద్ | మంత్రివర్యులు & రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 6 | నిమ్మల రామానాయుడు | మంత్రివర్యులు & జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 7 | బీసీ జనార్ధన్ రెడ్డి | మంత్రివర్యులు | సభ్యులు |
| 8 | ఎన్ అమరనాథ్ రెడ్డి | ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 9 | బీద రవిచంద్ర | ఎమ్మెల్సీ, జోనల్ కో - ఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 10 | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | ఎంపీ | సభ్యులు |
| 11 | దగ్గుమళ్ల ప్రసాదరావు | ఎంపీ | సభ్యులు |
| 12 | రాజేష్ కిలారు | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |

## తీర్మానాల కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | యనమల రామకృష్ణుడు | పొలిట్ బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | గురజాల మాల్యాద్రి | నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ | కో కన్వీనర్ |
| 3 | కింజరాపు అచ్చెన్నాయుడు | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి | మంత్రివర్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 5 | కొల్లు రవీంద్ర | మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు | సభ్యులు |
| 6 | సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 7 | కాలవ శ్రీనివాసులు | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 8 | MA షరీఫ్ | పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మైనార్టీ అఫైర్స్ సలహాదారులు | సభ్యులు |
| 9 | నక్కా ఆనంద్ బాబు | ఎమ్మెల్యే & పొలిట్‌బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 10 | కూన రవి కుమార్ | ఎమ్మెల్యే, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ | సభ్యులు |
| 11 | వర్ల రామయ్య | పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 12 | కిమిడి కళా వెంకట్రావు | ఎమ్మెల్యే & పోలిట్ బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 13 | పి. అశోక్ బాబు | మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి | సభ్యులు |
| 14 | పంచుమర్తి అనురాధ | ఎమ్మెల్సీ, చీఫ్ విప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 15 | పి. కృష్ణయ్య | ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ | సభ్యులు |
| 16 | చెరుకూరి కుటుంబ రావు | మాజీ ప్రణాళికా బోర్డు సభ్యుడు | సభ్యులు |
| 17 | టీడీ జనార్దన్ | పొలిటికల్ సెక్రటరీ | సభ్యులు |
| 18 | కొమ్మారెడ్డి పట్టాభి రామ్ | స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్, జాతీయ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 19 | నీలాయపాలెం విజయ్ కుమార్ | రాష్ట్ర బయో డైవర్సిటీ చైర్మన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 20 | నన్నూరి నర్సిరెడ్డి | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు (తెలంగాణ) | సభ్యులు |
| 21 | చిలువేరు కాశీనాథ్ | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |
| 22 | సామ భూపాల్ రెడ్డి | మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |

## వసతి ఏర్పాట్లు కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | కింజరాపు అచ్చెన్నాయుడు | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఎస్ సవిత | మంత్రివర్యులు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | కో కన్వీనర్ |
| 3 | రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి | పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు | కో కన్వీనర్ |
| 4 | దామచర్ల సత్యనారాయణ | జోనల్ కో-ఆర్డినేటర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ | కో కన్వీనర్ |
| 6 | వీరంకి వెంకట గురుమూర్తి | ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి | కో కన్వీనర్ |
| 7 | బీసీ జనార్ధన్ రెడ్డి | మంత్రివర్యులు | సభ్యులు |
| 8 | మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి | మంత్రివర్యులు | సభ్యులు |
| 9 | రెడ్డెప్పగారి మాధవి రెడ్డి | ఎమ్మెల్యే, విప్ | సభ్యులు |
| 10 | వైకుంఠం ప్రభాకర్ చౌదరి | జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 11 | పుట్టా సుధాకర్ యాదవ్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 12 | పుత్తా చైతన్య రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 13 | నంద్యాల వరదరాజుల రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 14 | జగన్ మోహన్ రాజు | రాజంపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | సభ్యులు |
| 15 | బి.టెక్ రవి | నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి | సభ్యులు |
| 16 | చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి | నియోజకవర్గ ఇంఛార్జ్ | సభ్యులు |
| 17 | కె రితేష్ రెడ్డి | నియోజకవర్గ ఇంఛార్జ్ | సభ్యులు |
| 18 | ముక్కా రూపానంద రెడ్డి | నియోజకవర్గ ఇంఛార్జ్ & కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ | సభ్యులు |
| 19 | దేవినేని చందు | రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 20 | జంగాల వెంకటేష్ | గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 21 | వినీల్ పులివర్తి | యువ నాయకులు | సభ్యులు |
| 22 | గంటా గౌతమ్ | టీడీపీ నాయకులు | సభ్యులు |
| 23 | బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ | జాతీయ పార్టీ క్రమశిక్షణా కమిటీ సభ్యుడు (తెలంగాణ) | సభ్యులు |
| 24 | కనగాల సాంబశివ రావు | మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ (తెలంగాణ) | సభ్యులు |
| 25 | షేక్ ఆరిఫ్ | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |

## సభా నిర్వహణ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా |
|---|---|---|
| 1 | కింజరాపు రామ్మోహన్ నాయుడు | కేంద్ర మంత్రివర్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి |
| 2 | పయ్యావుల కేశవ్ | మంత్రివర్యులు |
| 3 | గుమ్మడి సంధ్యా రాణి | మంత్రివర్యులు, పోలిట్ బ్యూరో సభ్యురాలు |
| 4 | కాలవ శ్రీనివాసులు | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు |
| 5 | బి వి జయనాగేశ్వర రెడ్డి | ఎమ్మెల్యే & ప్రజాపద్దుల కమిటీ సభ్యులు & రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 6 | ఎంఎస్ రాజు | ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు |
| 7 | నందమూరి సుహాసిని | మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు (తెలంగాణ) |
| 8 | నన్నూరి నర్సిరెడ్డి | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యుడు (తెలంగాణ) |

## భోజనాల ఏర్పాట్లు కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | బీసీ జనార్ధన్ రెడ్డి | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | అనగాని సత్య ప్రసాద్ | మంత్రివర్యులు & రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కో కన్వీనర్ |
| 3 | జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) | ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ & రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | కో కన్వీనర్ |
| 4 | ఎస్ సవిత | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 5 | నంద్యాల వరదరాజుల రెడ్డి | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 6 | పుత్తా నరసింహారెడ్డి | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | కో కన్వీనర్ |
| 7 | దామచర్ల సత్యనారాయణ | జోనల్ కో-ఆర్డినేటర్, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ | సభ్యులు |
| 8 | బీకే పార్థసారథి | ఎంపీ | సభ్యులు |
| 9 | చింతమనేని ప్రభాకర్ | ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 10 | ఆరిమిల్లి రాధా కృష్ణ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 11 | పేరాబత్తుల రాజశేఖరం | ఎమ్మెల్సీ, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 12 | సుగవాసి బాలసుబ్రమణ్యం | 2024 రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి | సభ్యులు |
| 13 | కేకే చౌదరి | ఖాదీ & విలేజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ | సభ్యులు |
| 14 | కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి | ముఖ్య నాయకులు | సభ్యులు |
| 15 | కస్తూరి విశ్వనాథ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యుడు |
| 16 | పరుచూరి కృష్ణ | ఆహ్వాన కమిటీ | సభ్యులు |
| 17 | కూరపాటి వెంకటేశ్వర్లు | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 18 | బండి పుల్లయ్య | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే (తెలంగాణ) | సభ్యులు |
| 19 | అజ్మీరా రాజు నాయక్ | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 20 | జనగాం నర్సింగ్ రావు | మాజీ రాష్ట్ర కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |

## పత్రికా, మీడియా & సోషల్ మీడియా కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | NMD ఫరూఖ్ | మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | వంగలపూడి అనిత | మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యురాలు | కో కన్వీనర్ |
| 3 | కొలుసు పార్ధ సారధి | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 5 | ఆదిరెడ్డి శ్రీనివాసు | ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 6 | ఆనం వెంకట రమణా రెడ్డి | ఆక్వా కల్చర్ ఛైర్మన్, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 7 | బి.వి వెంకట రాముడు | రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ | సభ్యులు |
| 8 | దారపనేని నరేంద్ర | మీడియా కమిటీ | సభ్యులు |
| 9 | శ్రీధర్ వర్మ | జోన్ 4 మీడియా కో-ఆర్డినేటర్ | సభ్యులు |
| 10 | నీలాయపాలెం విజయ్ కుమార్ | రాష్ట్ర బయో డైవర్సిటీ ఛైర్మన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 11 | దూండి రాకేష్ | ఆర్య వైశ్య ఛైర్మన్, వాణిజ్య విభాగం అధ్యక్షులు | సభ్యులు |
| 12 | తిరునగరి జ్యోత్స్న | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి (తెలంగాణ) | సభ్యులు |
| 13 | కాట్రగడ్డ ప్రసూన | మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే (తెలంగాణ) | సభ్యులు |
| 14 | ప్రకాష్ రెడ్డి | మాజీ రాష్ట్ర మీడియా కమిటీ అధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |

## ఆర్థిక వనరుల కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | అనగాని సత్య ప్రసాద్ | మంత్రివర్యులు & రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | పయ్యావుల కేశవ్ | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | పొంగూరు నారాయణ | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | టి జి భరత్ | మంత్రివర్యులు | సభ్యులు |
| 5 | బీద మస్తాన్ రావు | ఎంపీ, రాజ్యసభ | సభ్యులు |
| 6 | లావు శ్రీ కృష్ణ దేవరాయలు | టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు & ఎంపీ | సభ్యులు |
| 7 | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | ఎంపీ | సభ్యులు |
| 8 | మాగుంట శ్రీనివాసుల రెడ్డి | ఎంపీ | సభ్యులు |
| 9 | కేశినేని చిన్ని | ఎంపీ | సభ్యులు |
| 10 | మతుకుమిల్లి శ్రీభరత్ | ఎంపీ | సభ్యులు |
| 11 | గడ్డి పద్మావతి | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 12 | నెలూరి దుర్గా ప్రసాద్ | రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి (తెలంగాణ) | సభ్యులు |

## సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | కొండపల్లి శ్రీనివాస్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | గుమ్మడి గోపాల కృష్ణ | నాటక అకాడమీ ఛైర్మన్, పార్లమెంట్ సాంస్కృతిక సెల్ అధ్యక్షుడు | కో కన్వీనర్ |
| 3 | పంతగాని నరసింహ ప్రసాద్ | రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 4 | సాయిబాబా (హైదరాబాద్) | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | కో కన్వీనర్ |
| 5 | పొడపాటి తేజశ్వి | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కమిషన్ ఛైర్మన్ | సభ్యులు |
| 6 | జీవీఎన్ శేఖర్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 7 | దోర్నాల హరి బాబు | నెల్లూరు పార్లమెంట్ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు | సభ్యులు |
| 8 | సూర్య దేవర లత | రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి (తెలంగాణ) | సభ్యులు |
| 9 | వై వెంకట గాంధీ | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 10 | రాము (సీనియర్ ఎన్టీఆర్ వేషధారి) | ఉప్పల్ నియోజకవర్గ నాయకులు (తెలంగాణ) | సభ్యులు |

## ఫోటో ప్రదర్శన కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | ఆనం రామనారాయణ రెడ్డి | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | టి డి జనార్దన్ | పొలిటికల్ సెక్రటరీ | కో కన్వీనర్ |
| 3 | శ్రీపతి సతీష్ | మాజీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు (తెలంగాణ) | కో కన్వీనర్ |
| 4 | పంచుమర్తి అనురాధ | ఎమ్మెల్సీ , చీఫ్ విప్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి | సభ్యులు |
| 5 | కలిశెట్టి అప్పలనాయుడు | ఎంపీ | సభ్యులు |
| 6 | బిటి నాయుడు | ఎమ్మెల్సీ | సభ్యులు |
| 7 | పీతల సుజాత | ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 8 | వి ఎస్ అమీర్ బాబు | మాజీ ఇంచార్జ్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 9 | బాలిశెట్టి హరిప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 10 | కలపాతపు బుచ్చి రాంప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 11 | ఎన్. మాణిక్యరావు యాదవ్ | అండమాన్ & నికోబార్ అధ్యక్షులు (అండమాన్) | సభ్యులు |
| 12 | బతిని మురహరి గౌడ్ | మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |
| 13 | కోట సోమలింగం | మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |
| 14 | బొప్పన ప్రవీణ్ | ఎల్బీ నగర్ నియోజకవర్గ నాయకులు (తెలంగాణ) | సభ్యులు |
| 15 | కానూరి జయ శ్రీ | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 16 | ఎం బి రాజు | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు (తెలంగాణ) | సభ్యులు |
| 17 | శ్రీపతి సాయి సంప్రీత్ | సనత్‌నగర్ నియోజకవర్గ నాయకులు (తెలంగాణ) | సభ్యులు |

## ప్రతినిధుల నమోదు కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | చింతకాయల విజయ్ | రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | చిరుమామిళ్ల ప్రసాద్ | - | కో కన్వీనర్ |
| 3 | తల్లికోట హరికృష్ణ | రాష్ట్ర ఐటీడీపీ మాజీ అధ్యక్షుడు (తెలంగాణ) | కో కన్వీనర్ |
| 4 | పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు | ఎమ్మెల్యే | సభ్యులు |
| 5 | బండారు శ్రావణి శ్రీ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 6 | ఎ.వి రమణ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |
| 7 | కనకమేడల వీరాంజనేయులు | TPW | సభ్యులు |
| 8 | దమ్మాలపాటి కౌశిక్ | ఐటీడీపీ సమన్వయకర్త | సభ్యులు |
| 9 | నరాల సురేంద్ర | TPW రాష్ట్ర ఉపాధ్యక్షుడు | సభ్యులు |
| 10 | కొందయ్య చౌదరి కరుటూరి | రాష్ట్ర తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 11 | పచ్చా జగదీష్ | మాజీ ITDP రాష్ట్ర జనరల్ సెక్రటరీ (తెలంగాణ) | సభ్యులు |
| 12 | బాలకృష్ణ గౌడ్ | ITDP పార్లమెంట్ అధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |

## సభ ప్రాంగణ పరివేక్షణ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | నిమ్మల రామానాయుడు | మంత్రివర్యులు & జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | మంతెన సత్యనారాయణ రాజు | జోనల్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ | కో కన్వీనర్ |
| 3 | పుత్తా చైతన్య రెడ్డి | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 4 | రెడ్డెప్పగారి మాధవి రెడ్డి | ఎమ్మెల్యే, విప్ | కో కన్వీనర్ |
| 5 | బీద రవి చంద్ర | ఎమ్మెల్సీ, జోనల్ కో - ఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 6 | బి రామ్ గోపాల్ రెడ్డి | ఎమ్మెల్సీ, జోనల్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 7 | పెందుర్తి వెంకటేష్ | సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 8 | బి వి జయనాగేశ్వర రెడ్డి | ఎమ్మెల్యే & ప్రజాపద్దుల కమిటీ సభ్యులు & రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 9 | పులివర్తి నాని | ఎమ్మెల్యే | సభ్యులు |
| 10 | బండారు హనుమంతురావు | మాజీ గ్రంధాలయ జిల్లా చైర్మన్ | సభ్యులు |
| 11 | వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ (బుజ్జి) | కార్పొరేటర్ | సభ్యులు |
| 12 | కుందారపు కృష్ణమాచారి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 13 | ప్రదీప్ చౌదరి | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 14 | పొగకు జయరాంచందర్ | రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు (తెలంగాణ) | సభ్యులు |
| 15 | సాయి నాగార్జున | మాజీ పార్లమెంట్ యువత అధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |

## అలంకరణ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | పులివర్తి నాని | ఎమ్మెల్యే | కన్వీనర్ |
| 2 | రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి | పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యులు | కో కన్వీనర్ |
| 3 | బి.టెక్ రవి | నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | కో కన్వీనర్ |
| 4 | పుట్టా సుధాకర్ యాదవ్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 5 | బి రామ్ గోపాల్ రెడ్డి | ఎమ్మెల్సీ, జోనల్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 6 | మలిశెట్టి వెంకటేశ్వర్లు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |
| 7 | రాఘవ రెడ్డి కొండ్లపూడి | తిరుపతి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 8 | కందికంటి అశోక్ కుమార్ గౌడ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 9 | గుల్లపల్లి ఆనంద్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 10 | కొండపల్లి రామ్‌చందర్‌రావు | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 11 | కేతినేని హరీష్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యుడు (తెలంగాణ) | సభ్యులు |
| 12 | నల్లెల కిషోర్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యుడు (తెలంగాణ) | సభ్యులు |

## వాహన పార్కింగ్ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | మంతెన రామరాజు | ఏపీఐఐసీ చైర్మన్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | కన్వీనర్ |
| 2 | చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి | నియోజకవర్గ ఇంఛార్జ్ | కో కన్వీనర్ |
| 3 | పుత్తా చైతన్య రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 4 | బోడే ప్రసాద్ | ఎమ్మెల్యే, పార్లమెంట్ ప్రధానకార్యదర్శి | సభ్యులు |
| 5 | గొట్టిముక్కల రఘు రామరాజు | కార్పొరేషన్ చైర్మన్, టీఎన్టీయూసీ అధ్యక్షులు | సభ్యులు |
| 6 | పోలంరెడ్డి దినేష్ రెడ్డి | ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ చైర్మన్ | సభ్యులు |
| 7 | కర్రోతు బంగార్రాజు | ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ & నియోజకవర్గ ఇంచార్జ & రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |
| 8 | జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి | మాజీ ప్రొద్దుటూరు ఇంఛార్జ్ | సభ్యులు |
| 9 | ఎస్ గోవర్ధన్ రెడ్డి | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 10 | ఇల్లందుల రమేష్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 11 | పోలంపల్లి అశోక్ | మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |
| 12 | కొలన్ నర్సిహా రెడ్డి | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |

## రక్తదానం & మెడికల్ క్యాంపు కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి | మంత్రి వర్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | డా. జెడ్ శివ ప్రసాద్ | రాష్ట్ర టీడీపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 3 | డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ | మాజీ రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 4 | డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 5 | డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు | ఎమ్మెల్యే | సభ్యులు |
| 6 | డాక్టర్ వి.యం. థామస్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 7 | సీతంరాజు సుధాకర్ | విశాఖ సౌత్ నియోజకవర్గ ఇంఛార్జ్ & ఎన్టీఆర్ వైద్య సేవా వైస్ చైర్మన్ | సభ్యులు |
| 8 | డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి | నియోజకవర్గ ఇంఛార్జ్ | సభ్యులు |
| 9 | సవల దేవదత్త | AP స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ. | సభ్యులు |
| 10 | డాక్టర్ పత్తి హిమబిందు | అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు | సభ్యులు |
| 11 | జి మురళీ కన్నబాబు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 12 | డాక్టర్ గరిమెళ్ల వెంకట శ్రీ తేజ | ప్రొఫెషనల్ వింగ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 13 | డాక్టర్ వాసిరెడ్డి రామనాథం | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 14 | పర్లపల్లి రవీందర్ | మాజీ రాష్ట్ర TNSF అధ్యక్షులు (తెలంగాణ) | సభ్యులు |
| 15 | డాక్టర్ ఎ ఎస్ రావు | రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి (తెలంగాణ) | సభ్యులు |
| 16 | ముత్తినేని సైదేశ్వర్ రావు | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (తెలంగాణ) | సభ్యులు |
| 17 | శ్రీరామోజు శివ కుమార్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యుడు (తెలంగాణ) | సభ్యులు |

## రవాణా కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | పొంగూరు నారాయణ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | పుట్టా సుధాకర్ యాదవ్ | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 4 | బస్తిపాటి నాగరాజు | ఎంపీ | సభ్యులు |
| 5 | కంచర్ల శ్రీకాంత్ | ఎమ్మెల్సీ | సభ్యులు |
| 6 | మద్దిపాటి వెంకట రాజు | ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బడ్జెట్ ఎస్టిమేట్స్ కమిటీ మెంబెర్ | సభ్యులు |
| 7 | కొనకళ్ల నారాయణ | APSRTC చైర్మన్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | సభ్యులు |
| 8 | పిఎస్ మునిరత్నం | APSRTC వైస్ చైర్మన్ | సభ్యులు |
| 9 | పూల నాగరాజు | APSRTC జోనల్ చైర్మన్ | సభ్యులు |
| 10 | మల్లెల లింగారెడ్డి | మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ అధ్యక్షులు | సభ్యులు |
| 11 | రవి యాదవ్ | సీనియర్ నాయకులు | సభ్యులు |
| 12 | యాదా గౌడ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 13 | కాపా కృష్ణ మోహన్ | మాజీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు (తెలంగాణ) | సభ్యులు |
| 14 | సంజయ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |

## వాలంటీరుల నిర్వహణ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | కొల్లు రవీంద్ర | మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యుడు | కన్వీనర్ |
| 2 | భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి | ఎమ్మెల్సీ, జోనల్ కోఆర్డినేటర్ | కో కన్వీనర్ |
| 3 | అనిమిని రవి నాయుడు | శాప్ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి | కో కన్వీనర్ |
| 4 | M V ప్రణవ్ గోపాల్ | వీఎంఆర్‌డీఏ చైర్మన్ & TNSF రాష్ట్ర అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 5 | మద్దిపట్ల సూర్య ప్రకాష్ | రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 6 | నాదెండ్ల బ్రహ్మం | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 7 | బండారు అప్పల నాయుడు | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 8 | శ్రీరామ్ చినబాబు | రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు | సభ్యులు |
| 9 | చంద్రదండు ప్రకాష్ నాయుడు | మాజీ కార్పొరేషన్ చైర్మన్ | సభ్యులు |
| 10 | శ్రీపతిబాబు | తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు | సభ్యులు |
| 11 | నాగు నగేష్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు (తెలంగాణ) | సభ్యులు |
| 12 | అన్వర్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు (తెలంగాణ) | సభ్యులు |
| 13 | రామిని హరీష్ | మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ (తెలంగాణ) | సభ్యులు |

## జనసమీకరణ కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | గొట్టిపాటి రవి కుమార్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఎస్ సవిత | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | బీసీ జనార్ధన్ రెడ్డి | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 4 | ఎన్ అమరనాథ్ రెడ్డి | ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి | కో కన్వీనర్ |
| 5 | బీద రవిచంద్ర | ఎమ్మెల్సీ, జోనల్ కో - ఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి | కో కన్వీనర్ |
| 6 | జీవీ ఆంజనేయులు | ఎమ్మెల్యే, చీఫ్ విప్ | కో కన్వీనర్ |
| 7 | కాలవ శ్రీనివాసులు | ఎమ్మెల్యే, విప్ | సభ్యులు |
| 8 | ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ | ఎమ్మెల్సీ , నియోజకవర్గ ఇంఛార్జ్ | సభ్యులు |
| 9 | దేవినేని ఉమా మహేశ్వర రావు | రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 10 | ఏలూరి సాంబశివరావు | ఎమ్మెల్యే | సభ్యులు |
| 11 | నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 12 | ప్రత్తిపాటి పుల్లారావు | ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 13 | దామచర్ల జనార్ధన్ రావు | ఎమ్మెల్యే | సభ్యులు |
| 14 | ముత్తుముల అశోక్ రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 15 | బూర్ల రామాంజనేయులు | ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 16 | అయితాబత్తుల ఆనందరావు | ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులు | సభ్యులు |
| 17 | భాష్యం ప్రవీణ్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 18 | గుణపాటి దీపక్ రెడ్డి | జోనల్ కోఆర్డినేటర్, SEEDAP చైర్మన్ | సభ్యులు |
| 19 | గౌరు వెంకట్ రెడ్డి | మాజీ ఎమ్మెల్యే | సభ్యులు |

## సుందరీకరణ మరియు పరిశుభ్రత కమిటీ

| వ.సంఖ్య | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|
| 1 | వాసంశెట్టి సుభాష్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | కొమ్మారెడ్డి పట్టాభి రామ్ | స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి | కో కన్వీనర్ |
| 3 | ఎస్ గోవర్ధన్ రెడ్డి | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | కో కన్వీనర్ |
| 4 | షేక్ హసాన్ బాషా | హజ్ కమిటీ చైర్మన్, ఆహ్వాన కమిటీ సభ్యులు | సభ్యులు |
| 5 | కుడిపూడి సత్తిబాబు | రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ & రాష్ట్ర శెట్టిబలిజ సాధికారిక సమితి కన్వీనర్ | సభ్యులు |
| 6 | వంచ శ్రీనివాస్ రెడ్డి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 7 | వెలువెల దుర్గారావు | మాజీ స్టేట్ ట్రేడ్ సెల్ ప్రెసిడెంట్ (తెలంగాణ) | సభ్యులు |
| 8 | కసిరెడ్డి శేఖర్ రెడ్డి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ (తెలంగాణ) | సభ్యులు |
| 9 | ఓరగంటి ప్రభాకర్ | మాజీ రాష్ట్ర పార్టీ ట్రెజర్ (తెలంగాణ) | సభ్యులు |

## ఇక రేషన్ డిపోల్లోనే

# సరుకుల పంపిణీ




- వృద్ధులు, దివ్యాంగులకు డోర్ డెలివరీ
- ఎండీయూాల ద్వారా రేషన్ పంపిణీ నిలిపివేత
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): జూన్ 1వ తేదీ నుంచి రేషన్ డిపోల ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్నారు. మంగళవారం మీడియాతో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (ఎండీయూ) ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూ, గతంలో మాదిరిగానే చౌకధరల దుకాణాల (రేషన్ డిపో) ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.

### ఎండీయూాల్లో బియ్యం అక్రమ రవాణా

రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పకారం.. 25 శాతం మందికి నిత్యావసర సరుకులు అందటం లేదు. 26 శాతం మంది నుండి ఎండీయూ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. ఎండీయూ వాహనాలు వచ్చాక సరుకులు ఎటు వెళుతున్నాయో తెలియడంలేదు. ఇందుకు సంబంధించి వందలాది కేసులు నమోదయ్యాయి. ఎండీయూ ఆపరేటర్ల కొరత కూడా ఎక్కువగా ఉంది. సరుకుల పంపిణీలో ఎండీయూ ఆపరేటర్లలో జవాబుదారీతనం లోపించింది. ఈ కారణాలన్నింటి వల్ల తిరిగి రేషన్ డిపోల ద్వారానే సరుకులు పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల వలన ప్రభుత్వానికి రూ.353.81 కోట్లు ఆదా అవుతాయి. గతంలో 29 వేల చౌకధరల దుకాణాల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానం అమల్లో ఉండేది. గత ప్రభుత్వం ఈ విదానాన్ని స్వస్తి పలుకుతూ ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేసే విదానాన్ని తీసుకువచ్చింది. ఇందుకోసం 9,260 వాహనాల కొనుగోలుకు రూ.1860 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. పైలెట్ ప్రాజెక్టుకోసం మరో రూ.200 కోట్లను వెచ్చించింది. అయితే ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు వంటి ప్రయోజనం కలుగకపోవడమే కాకుండా బియ్యం అక్రమ రవాణాకు దారితీసింది. వ్యాను ఆపరేటర్లపై దాదాపు 200 కేసులు నమోదయ్యాయి. బియ్యం స్మగ్లింగ్ లో వీరు భాగస్వాములు అయ్యారు. మూడు రోజుల్లోనే 93 శాతం రేషన్ పంపిణీ చేసినట్లు చూపిస్తున్నారు. కానీ వినియెగదారులకు సరుకులు సరిగా అందడం లేదు. ఒక్కొక్క వాహనానికి నెలకు రూ.27 వేలు కార్పొరేషన్ నుండి చెల్లిస్తున్నారు. అయినప్పటికీ సరుకులు తీసుకోవడంలో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నాదెండ్ల వివరించారు.

### వృద్ధులు, దివ్యాంగులకు డోర్ డెలివరీ

గతంలో రేషన్ డిపోల్లో అయితే కార్డుదారులు వారికి వీలయిన సమయంలో వెళ్లి సరుకులు తీసుకునేవారు. ఎండీయూ వాహనాల విధానం వచ్చాక కార్డుదారులు పనులన్నీ మానుకుని వాటి కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకుని జూన్ 1 నుండి రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకున్నాం. 65 సంవత్సరాలు పైబడిన వృత్తులకు, దివ్యాంగులకు డోర్ డెలివరీ చేస్తాం. రేషన్ డిపోల్లో ఇతర సరుకులు కూడా అమ్ముకునే సౌకర్యాన్ని కల్పిస్తాము.

ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ, తదితర కార్పొరేషన్‌ల ద్వారా వాహనాలు పొందిన వారిలో 10 శాతం కట్టిన వారికి ఈ వాహనాలను ఉచితంగా అందజేస్తాం. దీపం-2 పథకం కింద మొదటి ఫేజ్ లో దాదాపు 99,700 మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీపం-2 ఫేజ్ టూ అమల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నారు. ఫేజ్-3 లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్ధిదారులు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో

# తెలుగు విశ్వవిద్యాలయం

**- కేబినెట్ ఆమోదంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం**

అమరావతి (చైతన్యరథం): రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలపడం తద్వారా కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్ర వరానికి పునఃవైభవం వస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా సాహిత్యం, సంస్కృతుల ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం పనిచేస్తుందని తెలిపారు. తెలుగు భాష, సాహిత్యం ఆధారంగా కళా సంస్కృతి, సంగీతం, రంగస్థల నాటకాలు, చిత్రలేఖనం తదితర వాటిలో అధునాతన అధ్యయానికి, పరిశోధనలు సులభతరం చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అన్ని భాషలను గౌరవిస్తూనే మాతృభాషకు అగ్రతాంబూలం ఇవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భవిష్యత్‌లో జరిగే శాస్త్రీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రంగంలోనూ ప్రాచీన తెలుగు పరిశోధనలకు అవకాశం కల్పిస్తామన్నారు. అంతేగాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, సంస్కృతి, శాస్త్రాలు సంపూర్ణంగా, సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, వారసత్వానికి వారధిగా నిలుస్తూ పవిత్ర గోదావరి చెంతన ఉన్న రాజమహేంద్రవరంలో తెలుగు వైభవంగా వెలుగొందుతుందన్నారు.రాబోయేరోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషా సంస్కృతులు, కళలు మరింతగా విరాజిల్లుతాయన్న ఆశాభావాన్ని మంత్రి దుర్గేష్ వ్యక్తం చేశారు.

# గుమ్మలక్ష్మీపురంలో తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మినీ మహానాడు



కురుపాం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు గుమ్మలక్ష్మీపురంలో కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ మినీ మహానాడు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరీ మాట్లాడుతూ... గూడు, గుడ్డ, నీడ అందించాలని ఆశయంతో ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. పేద వర్గాల కోసం తెలుగుదేశంపార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలతో తెలుగుదేశంపార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమ కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మే 27, 28, 29 తేదీలలో రాష్ట్రస్థాయి మహానాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. నేను టీడీపీ కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే పార్టీ తెలుగుదేశంపార్టీ అని అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవచేయడం మనందరి అదృష్టమని తెలిపారు. మినీ మహానాడులో నియోజకవర్గం పరిధిలోని 14 అంశాలను తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రావివలస గ్రామంలో మాటామంతి కార్యక్రమం

నిమ్మాడ (చైతన్యరథం): మాటామంతి కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గం రావివలస గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికవడం సంతోషంగా ఉందని పలువురు గ్రామస్థులు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం పరిధిలోని రావివలస గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఎండల మల్లికార్జునస్వామి ఆలయాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 22న మాటా మంతి కార్యమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఎంపికతో గ్రామ రూపురేఖలు మారనున్నాయి. మాటా...మంతీ కార్యక్రమానికి ఎంపిక ఈ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభి వృద్ధి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించనున్నారు. మాటా మంతి కార్యక్రమంలో భాగంగా ఎంపికైన ఈ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు, అన్ని మౌలిక వసతులు కల్పించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల ఉండగా వీటిలో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం రావివలస గ్రామాన్ని ఎంపిక చేయడం విశేషం. గ్రామంలో ఉన్న ఎండల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నారు అందుబాటులో భాగంగా 22న ఉపముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో మాట్లాడనున్నారు. ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే శిరీష దేవి



రంపచోడవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గంలో మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే మిరియాల శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబూ రమేష్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి వెళ్లి, రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ... ఎన్టీఆర్ కాలంలోనే గిరిజనాభివృద్ధి జరిగిందని, ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాతే పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. పేదవాడు బాగుండాలనే కూడు, గూడు, గుడ్డ ఉండాలని మంచి లక్ష్యంతో పార్టీని స్థాపించి, అతి తక్కువ కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి నేటికీ తిరుగులేని పార్టీగా నిలిపారన్నారు. తెలుగుదేశం పార్టీని నేటికీ కూడా తిరుగులేని పార్టీగా ముందుకు సాగుతుందంటే బలమైన నాయకుడు మన పార్టీని నడిపిస్తున్నారని ఆయనే చంద్రబాబునాయుడు అని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలన్నా ఉద్దేశంతో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే గురుకులాల విద్యాలయాలు స్థాపించడం జరిగిందన్నారు. రంపచోడవరం, పాడేరు జిల్లాగా ఉండటంతో 300 కిలోమీటర్లపైగా ప్రయాణించాల్సి వస్తుందని అందుకు రంపచోడవరాన్నే జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా తీర్మానం చేశామని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పునరావాస, ప్యాకేజీ మంజూరు చేయాలని తీర్మానం చేశామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా చంద్రబాబుకి, లోకేష్‌కి, మీ ఎమ్మెల్యే అయిన నాపైనా మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు.

# నర్సీపట్నంలో మినీ మహానాడు సూపర్ హిట్

● పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్తలకు గౌరవ సన్మానం



నర్సీపట్నం (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలేరని, దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి కూడా టీడీపీ పెద్దపీట వేస్తుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. 80 సంవత్సరాలు నిండినప్పటికీ యువకుల్లా ఇప్పటికీ పార్టీకి సేవలందిస్తున్న వారికి గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బూత్ స్థాయిలో మెజారిటీ సాధించిన బూత్ ఇన్‌ఛార్జ్‌లకు ఘన సత్కారం చేసి "మేమెంటోలు" పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మినీ మహానాడులో తీర్మానాలు చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి సుమారు 4000 మంది కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలుగుజాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు, పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే దృఢ సంకల్పంతో టీడీపీని స్థాపించారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుకు పునాది వేసింది అన్న ఎన్టీఆర్ ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతబాబు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, తాండవ జలాశయ చైర్మన్ కరక సత్యనారాయణ, చింతకాయల రాజేష్, నాలుగు మండలాల టీడీపీ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# బొబ్బిలి నియోజకవర్గంలో మినీ మహానాడు... పాల్గొన్న ఎంపీ కలిశెట్టి

బొబ్బిలి (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు బేబి నాయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున నియోజవర్గ ప్రజలు కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... బొబ్బిలి ప్రజలుపై ప్రత్యేకమైన అభిమానం ఉందని... బేబీ నాయన ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చేయడం, మరియు పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ కోసం నీతి, నిజాయితీతో, క్రమశిక్షణతో పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లాలని కోరారు. మహానాడు కార్యక్రమం అనేది తెలుగుదేశంపార్టీకి ప్రతీ సంవత్సరం వచ్చే ఒక పండగ అని, మనందరిది ఒక కుటుంబం అని తెలియజేసారు. పార్టీ మనకేం ఇస్తుందని కాకుండా, పార్టీకి మనమేం చేస్తామనే కోణంలో ప్రతీ కార్యకర్త ఆలోచన చేయాలన్నారు. నిస్వార్థంగా కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ పదవులు ఇచ్చి, గౌరవిస్తుందని, దానికి తానే ఒక మంచి ఉదాహరణ అని అన్నారు. ఈ సమావేశంలో హాజరైన నాయకులు మరియు కార్యకర్తలు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యొక్క సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ చేస్తున్న కృషిని కొనియాడారు. రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని అభినందిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేస్తామని కార్యకర్తలు, నాయకులు సమక్షంలో సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



ఎస్‌కోట (చైతన్యరథం): మహిళలు ఆర్థి కంగా నిలదొక్కుకోవాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరారు. ఎస్.కోట శ్రీనివాసకాలనీ సామాజిక భవనంలో ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ ద్వారా మెలకువలు నేర్చుకొని కుటుంబాల కు ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని మహిళలకు సూచించారు. మహిళలు కుట్టు మిషన్ల శిక్షణను వినియోగించుకొని స్వశక్తితో బతకాలని పిలుపునిచ్చారు. లక్కవరపుకోటలో ప్రభుత్వం మంజూరు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండలా ధ్యక్షుడు జీఎస్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పార్టీ పట్టణాధ్యక్షుడు కొణ దం మల్లేశ్వరరావు, నాయకులు కాపుగంటి వాసు, చక్కా కిరణ్, పెదగాడి రాజు, అనకాపల్లి చెల్లయ్య పాల్గొన్నారు.

# కేసులన్నీ తేలితే జగన్ జైలుకే : యనమల రామకృష్ణుడు



అన్నవరం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ రాష్ట్ర సంపదను దోచుకుని, ఖజానాను పాడుచేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ మంత్రి, తెదేపా పొలిట్బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. రూ.3,700 కోట్లు లిక్కర్ ఆదాయం అకౌంట్ కాకుండా ఆయన ఇంట్లోకి వెళ్లిందని, రూ.1,300 కోట్లు ఇసుక సొమ్ము దోచుకున్నారని దర్యాప్తు చేస్తుంటే రూ.వేల కోట్లు జగన్ తినేశాడని బయటకు వస్తుందన్నారు. కేసులన్నీ తేలితే జగన్ జైలుకే తప్పా మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు. కాకినాడ జిల్లా అన్నవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెదేపా మహానాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అధ్యక్షతన సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యనమల మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.14 లక్షల కోట్లు అప్పులు చేశారని, రూ. లక్ష కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుందన్నారు. ఖజానాను గాడిలో పెట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన 2029 ఎన్నికల తర్వాతే తప్పా ఎన్నికల ముందు జరిగే అవకాశం ఏమాత్రం లేదన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు నియోజకవర్గాల వారీగా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తయారవుతుందని యనమల తెలిపారు.

# పసుపుమయమైన ముమ్మిడివరం... విజయవంతంగా మినీ మహానాడు



ముమ్మిడివరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు ముమ్మిడివరం విష్ణాలయం సెంటర్ డిఎల్ఎఫ్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అధ్యక్షతన మినీ మహానాడు సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన నేతలు... 2024-25లో పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ మరణించిన నాయకులకు సంతాపం తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్లో అమరులైన వీర జవాన్లకి సమావేశం ఘన నివాళులర్పించింది. అనంతరం పలు తీర్మానాలను సభ ముందుంచి ఆమోదించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి స్థానిక శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ... వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వంలో చేపట్టామని దీనిలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4000 రూపాయలకు పెంచామని, ముమ్మిడివరం నియోజకవర్గంలో 40,932 మంది లబ్ధిదారులకు రూ.17 కోట్ల 24 లక్షలు పెన్షన్ రూపంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 30 కోట్ల రూపాయలతో 196 సిసి మరియు డ్రెయిన్లు నిర్మాణం చేస్తున్నారని, సుమారు మూడు కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు మరమ్మత్తు మరియు కొత్త రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందని, పేదవారికి తక్కువ ధరల్లో నాణ్యమైన భోజనం అందించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఇంజరం వద్ద మూడు కోట్ల రూపాయలతో ఆర్అండ్బి రోడ్డు వద్ద బ్రిడ్జ్ నిర్మాణం, నియోజకవర్గ పరిధిలో 25 కోట్ల రూపాయలతో 37 ప్రదేశాలలో రక్షిత మంచినీటి ట్యాంకులు మరియు పైపులైన్లు నిర్మాణం, 161 కోట్ల ఏఐఐబి నిధులతో ముమ్మిడివరం నగర పంచాయితీలో సమగ్ర మంచినీటి సరఫరా కార్యక్రమం, ఓఎన్జిసి నష్టపరిహారం కింద చేపల వేట మీద ఆధారపడిన సుమారు 20వేల మందికి 133 కోట్ల పంపిణీ, విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం కార్యక్రమం, అన్నదాత సుఖీభవ జూన్ లో రైతుల ఖాతాలో జమ,ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రారంభిస్తాం అని ఆయన తెలిపారు.

# సమున్నత ఆశయం... తెలుగుదేశం లక్ష్యం : ఎమ్మెల్యే ఏలూరి

**•పర్చూరులో అంగరంగ వైభవంగా మినీ మహానాడు**



పర్చూరు (చైతన్యరథం): సమున్నత ఆశయంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహర్నిశలు మహా ఆశయంతో ముందుకు సాగుతున్నారని,మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక పండుగని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ మహానాడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి కి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు.ఎన్టీఆర్ వారసత్వం ఆయన దీవెనలతో మంత్రి లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తర్వాత దేశానికి సుపరిచితం,పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు.అదరని బెదరని గుండె మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతం అన్నారు.కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నాతో సహ నియోజకవర్గంలో 200 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారని పేర్కొన్నారు. ఫామ్ 7 అక్రమార్కులని వదిలేది లేదన్నారు. అభివృద్ధిలో పర్చూరు అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అన్నదాతలకు ఏ సమస్య రాకుండా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మీ నమ్మకం... విశ్వాసం... నిలబెడతానని.... మీరు నాపై చూపిన అభిమానం మరువలేనిది అన్నారు. దానికి నిదర్శనమే హ్యాట్రిక్ విజయం అందించడమని పేర్కొన్నారు. మీ ప్రేమ అభిమానానికి నిదర్శనం 24 వేల మెజారిటీ రావడం అన్నారు. రెట్టించిన ఉత్సాహంతో బాధ్యతగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానన్నారు.టీడీపీ అంటే అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం అన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ పటిష్టంగా ఉందని, పర్చూరు నియోజకవర్గంలో 59 వేల మందికి పైగా సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేని వన్నారు.దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి సంక్షేమాన్ని నిరంతరం కొనసాగించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తే.. జగన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేయాలని చూస్తారని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం సేవలందించేందుకు ప్రభుత్వం వినూత్న రీతిలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు.

# పల్లపు ప్రాంతాలు నీటమునిగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం

**•ఏ పార్టీ వారు ఉన్నా అక్కడ అభివృద్ధి చేయడమే మా ధ్యేయం**

**•వైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి చేయదు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమండ్రి నగరంలోని పల్లపు ప్రాంతాలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. స్థానిక 39వ వార్డులో 36, 38, 39 డివిజన్లకు సంబంధించి రూ.కోటి 50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ వర్షం కురిసిన సమయంలో పల్లపు ప్రాంతాలు జలమయం కాకుండా చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. వీరభద్రపురం, బోధి స్కూలు, కృష్ణానగర్, ఆదెమ్మ దిబ్బ, లింగంపేట వాంబే గృహాలు, ఎన్.ఆర్.సి లైనులో ఎక్కువ నీట మునుగుతున్నట్లు గమనించామని ఆయన చెప్పారు వీరభద్ర పురం వద్ద డ్రైను నిర్మించడం వల్ల వర్షం నీరు అరగంటలో లాగేసిందని, గతంలో రెండు గంటలు పట్టేదని ఆయన అన్నారు. అయితే రోడ్డుమీద నీరు నిలిచి పోతోందని గమనించామని ఆయన చెప్పారు. ఇక్కడ రోడ్డు నిర్మాణం సరైన రీతిలో జరిగితేనే వర్షం నీరు రోడ్డు మీద నుంచి కాలువలోకి వెళుతుందని ఈ సమస్యకు సరైన పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. దీని కోసం రూ. కోటిన్నర రుడా నిధులతో రోడ్డు లెవెల్ చేయడానికి నిర్మాణ పనులు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఇది పూర్తయితే వర్షం ముంపు నీరు రోడ్లమీద నుంచి కాలువలోకి వెళుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గొప్పలు చెప్పబోమని, ఆతర్వాత సమస్య ఎదురైతే ఏం చేయాలనేది ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్లవైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం చేయదని అన్నారు.గతంలో వారు అభివృద్ధి పనులు చేయాలంటే ఆ ప్రాంతంలో టీడీపీ వారు అధికంగా ఉన్నారనే సాకుతో పనులు చేసేవారు కాదని, అలాగైతే నగరంలో మూడు వంతులకు పైగా టీడీపీ వారే ఉన్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇప్పుడు తాము అక్కడ వైసీపీ వారా, టీడీపీనా కాంగ్రెస్ వారా అని చూడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఎందుకంటే వారు నియోజకవర్గ ప్రజలని ఆయన స్పష్టం చేశారు. 39వ వార్డులో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తున్నాయని తమపార్టీ నాయకుడు బుడ్డిగ రవి తన దృష్టికి తీసుకు రాగానే అక్కడ రెండు ట్రాన్స్ ఫారాలు వేయించామని వెంటనే సమస్య పరిష్కారం అయిందని ఆయన చెప్పారు. ఇదే వార్డులో జిమ్ పరికరాలు పాడవుతున్నాయని,వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, అక్కడ పిల్లలు కాలువలో జారిపడకుండా బాగు చేయిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : గన్ని



తాడేపల్లిగూడెం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. తాడేపల్లిగూడెంలోని మాగంటి అన్నపూర్ణ కల్యాణ మండపంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి, భవన, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాజ్జీ ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని ప్రధాన అంశాలను మహానాడుకు పంపించడానికి తీర్మానాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలతో టీడీపీ ముందుకు సాగుతుందన్నారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న టీడీపీ కార్యకర్తలు పార్టీని వీడకుండా వెన్నంటే ఉన్నారని గుర్తు చేశారు. వలవల బాజ్జీ మాట్లాడుతూ ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతికార్యకర్తకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. టైలరింగ్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ ఆకాశపు స్వామి, నాయకులు గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, గంధం సతీశ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల అచ్యుతం, పీతల సత్యనారాయణ, షేక్ బాజీ, పద్మనాభుని మురళీ, కొల్లి రమావతి పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో మిర్చి యార్డులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు మిర్చియార్డులో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని వాటిపై సమగ్ర విచారణ చేపట్టి దోషుల్ని కఠినంగా శిక్షించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ హయాంలో మిర్చియార్డును అడ్డాగా చేసుకుని పెద్దఎత్తున అక్రమాలకు తెరతీశారని, ట్రేడ్ లైసెన్స్ పేరుతో కోట్లు దోచుకున్నారని అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ యార్డు అయిన గుంటూరు మిర్చి యార్డు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, వైసీపీ నేతలు ఇష్టానుసారం దోచుకుని తిన్నారన్నారు. ఇప్పటికే 683 లైసెన్సులు ఉన్నాయని, వైసీపీ హయాంలో 200 అక్రమ లైసెన్స్‌లు పొంది బీనామీ పేర్లతో ఐదేళ్లలో రూ.140 కోట్ల మేర అక్రమాలు జరిగాయని అన్నారు. నా నియోజకవర్గ పరిధిలో అవినీతికి తావులేదని, దీనిని తాను ఉపేక్షించనని, స్థానిక నాయకుల ద్వారా అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తామని గళ్ళా మాధవి తెలిపారు. అవినీతిపై సమగ్ర విచారణ జరిగి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అమరావతి భూసేకరణకు రైతులు సహకరించాలి




పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి రాజధాని కోసం జరిగిన రెండో విడత భూసేకరణ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. మంగళవారం బలుసుపాడు గ్రామంలోని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన భాష్యం ప్రవీణ్ కుమార్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అధికారులతో కలిసి భూసేకరణపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా రాజధాని నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. రాజధాని అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని, భూ సేకరణకు సహకరించిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాంత్ రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

## తేలని తిరువూరు పంచాయతీ

**● కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేసిన అధికారులు**




తిరువూరు (చైతన్యరథం): నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారం ఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. గత సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు.

## గన్నవరంలో అత్యంత వైభవంగా మినీ మహానాడు



గన్నవరం (చైతన్యరథం): ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక ఏబీ కన్వెన్షన్ హాల్ నందు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు అధ్యక్షతన మినీ మహానాడు 2025ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణాజిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రతిమకు పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం 20 అంశాలతో తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామంలో పటిష్టం చేస్తున్నామని, కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో సమాజంలో సమానత్వం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాలుగా గన్నవరం నియోజకవర్గాన్ని విధ్వంసం వైపు నడిపించారని ప్రస్తుతం వాటి నుండి కోలుకొని పూర్వవైభవం దిశగా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా గన్నవరంలోని వారి క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించినట్లయితే వారి సమస్యకు తగిన పరిష్కారం లభించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీతో తనను గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రజక కాలనీలో పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చీఫ్ విప్ జీవి

వినుకొండ (చైతన్యరథం): మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద రాజీవ్ రజక కాలనీలో పైప్‌లైన్ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఆర్‌డబ్ల్యూ జలజీవన్ పథకం ద్వారా 19.89 లక్షల నిధులతో కాలనీలోని 250 ఇళ్లకు తాగునీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. త్వరలో అంతర్గత రోడ్లు, అంగన్వాడి కేంద్రం, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేట, నందిగామలో ఇండస్ట్రీయల్ పార్క్! : ఎంపీ కేశినేని శివనాథ్

**● విజయవాడ సెంట్రల్, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఘనంగా మినీ మహానాడు**



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట, నందిగామలో రెండు వేల ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ రాబోతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. మంగళవారం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని జగ్గయ్యపేట, విజయవాడ సెంట్రల్, తిరువూరు తదితర నియోజకవర్గాల్లో జరిగిన మినీ మహానాడు కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటిగా జగ్గయ్యపేటలో నిర్వహించిన మినీ మహానాడులో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పుట్టినరోజును పురస్కరించుకుని రఘురాం చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... జగ్గయ్యపేట నియోజకవర్గంలో త్వరలో స్వచ్ఛంధ్రా కార్యక్రమం ద్వారా నియోజకవర్గాన్ని పరిశుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని, జగ్గయ్యపేటలో మరిన్నీ పరిశ్రమలు వచ్చి యువతకి ఉపాధి కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం ఆలోచిస్తుందని, త్వరలోనే పెద్ద ఇండస్ట్రియల్ పార్క్ రాబోతుందన్నారు. వైకుంఠపురం-అమరావతి మధ్య కృష్ణా నదిపై బ్రిడ్జి వస్తే జగ్గయ్యపేట నందిగామ మరింత అభివృద్ధి బాటలో వస్తుందని, సాగు- తాగు నీటి సమస్య తీరుతుందన్నారు. పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

**మెజార్టీ ఉన్న పార్టీకే ఛైర్మన్ పీఠం... తిరువూరు ఘటనపై ఎంపీ స్పందన**

తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నిష్పక్షపాతం జరగాలని, అధికారంలో ఉన్నా తమపై ఇంకా వైసీపీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు తగ్గలేదని ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు విజయవాడ నుంచి రౌడీమూకలతో బయలుదేరిన వైసీపీ గుండాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలుఅడ్డుకుని పోలీసులకు అప్పగించారని అన్నారు. తాము ఎక్కడ కౌన్సిలర్లు అడ్డుకోలేదని, క్యాంప్ రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసున్నారు. ఎన్నికలు సజావుగా జరగాలన్నదే తమ కోరిక అని, ప్రశాంత వాతావరణంలో తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతాయన్నారు. మెజార్టీ ఎక్కువ ఏ పార్టీ వుంటే ఆ పార్టీ ఛైర్మన్ పీఠం దక్కించుకుంటుందన్నారు.వైసీపీకి బలం ఉంటే క్యాంప్ రాజకీయాలు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ఎంపీ కేశినేని ప్రశ్నించారు.

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి సీఎంను కలుస్తా : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

సెంట్రల్ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు కలవనున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం సింగ్‌నగర్‌లోని షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అంతకు మించిన అభివృద్ధి జరగబోతుందన్నారు. సింగ్ నగర్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మరో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బొండాతో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



# ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావం

### ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సంఘీభావం తెలుపుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా గాంధీ బొమ్మ సెంటర్‌లో గాంధీ మహాత్ముడికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ




బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ ర్యాలీ కొనసాగించారు. ర్యాలీలో మాజీ ఆర్మీ ఉద్యోగులతో పాటు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ... పహల్ గామా లో 26 అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని మన దేశంతో పాటు కాశ్మీర్ అభివృద్ధి చెందుతుందని ఓర్వలేక పాకిస్తాన్ ప్రభుత్వం, ఉగ్రవాదులతో చేతులు కలిపి దాడులు చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులకు భారతదేశం భయపడదని ఆపరేషన్ సిందూర్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేసి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటానికి కృషి చేసిన త్రివిధ దళాలకు నా సెల్యూట్ అని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. జై సిందూర్ జై భారత్ అని నినాదాలతో గిద్దలూరు పట్టణం మారుమోగింది. కార్యక్రమంలో ప్రజలు స్వచ్చందంగా భారీగా పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లపై సమీక్ష

### పాల్గొన్న అధికారులు, టీడీపీ ప్రతినిధులు

కడప, (చైతన్యరథం): కడప జిల్లా పబ్బాపురం మహానాడు సభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకు మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. సభ ప్రాంగణ అభివృద్ధి, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నియంత్రణ, పారిశుధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై సమీక్ష చేసి, మహానాడు విజయవంతంగా జరగేందుకు అవసరమైన సూచనలు అధికారులకు అందించారు.



# డ్రైనేజీ మరమ్మతు పనుల పరిశీలన

### ఆరా తీసిన ఎమ్మెల్యే, కలెక్టర్

బాపట్ల, (చైతన్యరథం): జిల్లాలో నీటిపారుదల శాఖ, డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మతు పనులను కలెక్టర్ జె. వెంకట మురళి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని,వాగు విస్తీర్ణం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం నరసాయపాలెం దగ్గర నల్లమడ వాగు లాకులను పరిశీలించారు. నల్లమడ వాగు లాకుల గురించిన వివరాలను నీటిపారుల శాఖ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు అక్కడ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.







నెల్లూరు జిల్లాలో టీడీపీ మినీ మహానాడు కార్యక్రమాలు సందడిగా జరిగాయి. ఉదయగిరి, ఆత్మకూరు, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది.




# సందడిగా చంద్రగిరి మహానాడు

### ఆధ్యక్షత వహించిన పులివర్తి

చంద్రగిరి, (చైతన్యరథం): తిరుపతి రూరల్ మండలం తనపల్లి వద్ద రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మహానాడు ఘనంగా ప్రారంభమయింది. ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షత వహించారు. మినీ మహానాడుకు హాజరైన నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను, ప్రజలను ఎమ్మెల్యే పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముందుగా నియోజకవర్గంలో మృతిచెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు.

### గిద్దలూరులో టీడీపీ మహానాడు ప్రారంభం

గిద్దలూరు, (చైతన్యరథం): శ్రీ విట్ట కళ్యాణ మండపంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముతుముల అశోక్ రెడ్డిహాజరయ్యారు. ఆయనను పార్టీ నాయకులు ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు.




# సూర్య ఘర్‌తో విద్యుత్ బిల్లు అదా

### విద్యుత్ పొదుపు దేశ ప్రగతికి మలుపు

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ప్రతి ఇంటి పైకప్పు పై ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లులు బాగా తగ్గించుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని సాయి ఆరామ్‌లో మంగళవారం సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ చేతన్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ కొనుగోలు కూడా తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా ప్రజలు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్థానిక కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు ,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

తిరుమల, (చైతన్యరథం): టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడుగారి అధ్యక్షతన తిరుమలలో మంగళవారం జరిగిన పాలకమండలి సమావేశంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. 55



### చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రధానమైన అజెండాలపై బోర్డు సమావేశం జరిపిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తిరుపతిలో స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధిపై బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో పలు క్యాంటీన్లకు టెండర్లు పిలిచేందుకు బోర్డు నిర్ణయించింది. భక్తులకు నాణ్యమైన ఆహారం విక్రయించగల గుర్తింపు ఉన్న ప్రముఖ సంస్థలు టెండర్లలో పాల్గొనే అవకాశాన్ని కల్పించే అంశంపై బోర్డు చర్చించింది. తిరుమలలో పలు మఠాల ఆక్రమణలపై సర్వే రిపోర్టు ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు తిరుమల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేయడంపై బోర్డు నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి సభ్యులు, ఈఓ. జె.శ్యామలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మిగనూరు మినీ మహానాడు

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): పట్టణంలోని కుర్ని కళ్యాణమండపంలో మహానాడు సన్నాహక సమావేశం వేడుకగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ బస్తీపాటి నాగరాజు, కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహంతో పాటు బీవీ మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల పాకిస్థాన్ సైనికుల కాల్పుల్లో అమరుడైన జవాన్ మురళీనాయక్‌కు నివాళిగా నాయకులతో కలిసి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. నియోజవర్గంలో అత్యధిక పార్టీ సభ్యత్వాలు నమోదు చేసినవారికి సన్మానం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని, చేనేత మెగా టెక్స్ టైల్ పార్క్ నిర్మాణ కార్యాచరణ ప్రణాళిక యువతకు ఉద్యోగావకాశాలపై శ్రద్ధ వహించాలని తీర్మానంలో పేర్కొన్నారు. గోనెగండ్ల మండలంలో తాగునీటి ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు, గాజులదిన్నె ప్రాజెక్టు బలోపేతం చేయాలని నిర్ణయించారు. నందవరం మండలంలోని శ్రీ గురురాఘవేంద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్ బలోపేతం చేయాలని, ఎమ్మిగనూరు మండలంలో తాగునీటి వాటర్ గ్రిడ్, ఆర్డీఎస్, ఎల్ఎల్సీ ప్రయోజనాలను ద్విగుణీకృతం చేయాలని నిర్ణయించారు. ఎస్సీ సంక్షేమం, అభివృద్ధి, కులవర్గీకరణ, బీసీ సంక్షేమ పథకాలు, కార్పొరేషన్లు, పదవులు, మరియు ఇతర అభివృద్ధి అంశాలు, బ్రాహ్మణ, ఓబీసీ, మైనారిటీ క్రిస్టియన్ పాస్టర్ల గురించి చర్చించారు. రైతుల సంక్షేమం, సాగునీరు, అభివృద్ధి, మహిళా సంక్షేమం, ఉపాధి అభివృద్ధి అంశాల గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. కడప జిల్లాలో జరిగే మహానాడుకు జనసమీకరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.



# కడప మహానాడులో ప్రొద్దుటూరు సత్తాచాటాలి

### టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పిలుపు

ప్రొద్దుటూరు, (చైతన్యరథం): ప్రొద్దుటూరు నియోజకవర్గ మినీ మహానాడు సమావేశం మంగళవారం ఘనంగా ప్రారంభమయింది. కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జులు, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. త్వరలో కడప టీడీపీ మహానాడు విజయవంతం కావాలంటే ప్రతి నియోజకవర్గ స్థాయిలో సమగ్ర కార్యకలాపాలు, కార్యకర్తల ఐక్యత అవసరమని పేర్కొన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడు కోసం ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి బలమైన ప్రాతినిధ్యం ఉండాలన్నారు. ఈ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా ముందుకుసాగాలని సూచించారు.

**జమ్మలమడుగులో...**

జమ్మలమడుగు: నియోజకవర్గంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పాలనలో చూపిస్తున్న పారదర్శకత గురించి కార్యకర్తలకు వివరించారు. అలాగే ఈ నెల 27, 28, 29 తేదీల్లో





కడపలో జరగనున్న మహానాడు గురించి అవగాహన కల్పిస్తూ, జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ప్రతి కార్యకర్త నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు.



ఆసుపత్రి ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరయిన చెక్కులను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6,83,958/- రూపాయలు మంజూరు చేయబడినవి, ఈ కార్యకమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కడప ఎమ్మెల్యే ముందుచూపు

### రెడ్డప్పగారి మాధవి చొరవతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

కడప, (చైతన్యరథం): నగరంలోని ప్రకాశ్‌నగర్‌లో బహుళ అంతస్తుల భవనాల వద్ద గుర్రపుడెక్క మూసేయడంతో మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, వర్షాకాలంలో ముంపు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం నెలకొంది. మంగళవారం సమస్యాత్మక ప్రదేశాన్ని కడప ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి స్వయంగా సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. సంబంధిత అధికారులతో చర్చించి, గుర్రపుడెక్కను తొలగించి కాలువలో మురుగు ప్రవాహాన్ని పునరుద్ధరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలానికి ముందే ప్రజల ఇబ్బందులు తలెత్తకుండా చూడటమే లక్ష్యంగా మాధవి ఈ చర్యలు చేపట్టడం విశేషం.

# ఆలూరులో ఘనంగా మినీమహానాడు

### పాల్గొన్న కర్నూలు ఎంపీ, ఆలూరు ఎమ్మెల్యే తదితరులు

ఆలూరు, (చైతన్యరథం): కర్నూలు జిల్లా ఆలూరు పట్టణంలో ని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలూరు నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి గారితో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా అనంత అర్బన్ మినీ మహానాడు

### అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మినీ మహానాడు ప్రారంభమయింది. కార్యక్రమంలో ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి పరిశీలకుడు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా, నగర టిడిపి అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా పార్టీ పతాకానికి వందన సమర్పణ జరిగింది. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# రఘునాథరెడ్డికి టీడీపీ నేతల నివాళులు

### భౌతికకాయాన్ని సందర్శించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మంగళవారం రాయచోటి మండలం, అబ్బవరం, కట్టవకిందపాపిరెడ్డిగారిపల్లెకు చెందిన పాపిరెడ్డి రఘునాథరెడ్డి భౌతిక కాయానికి బుధవారం పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యూసఫ్ అవుట్..అభిషేక్ ఇన్!



ఆపరేషన్ సిందూర్ గురించి వివరించటంతో పాటు ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం సంహించేది లేదన్న భారత దృఢ వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించేందుకు విదేశాలకు వెళ్తున్న పార్లమెంటు ప్రతినిధుల బృందంలో తాజాగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తరపున ఆ పార్టీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీకి చోటు లభించింది. ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు ఉద్దేశించిన ఏడు బృందాలు విదేశాలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ఈ బృందాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలకు చోటు కల్పించారు.

తొలుత ఆపరేషన్ సింధూర్ డెలిగేషన్ కోసం ఒక పేరును సూచించాలని టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కోరడంతో అభిషేక్ పేరును ఆమె సూచించారు. అయితే కేంద్రం మాత్రం మమత సూచించిన అభిషేక్‌ను కాదని టీఎంసీ నుంచి బరంపూర్ ఎంపీ, మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ పేరును చేర్చింది. దీనిపై మమత వ్యతిరేకత వ్యక్తం చేయటంతో ఆ బృందం నుండి పఠాన్ తప్పుకున్నారు. దీంతో తాజాగా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీని కేంద్రం ఎంపిక చేసింది. దీనిపై టీఎంసీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో తమ పార్టీ తరపున అభిషేక్ను ఎంపిక చేయడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బెంగాల్ దృఢ వైఖరిని ఆయన ప్రతిబింబించడమే కాకుండా.. ప్రపంచ దేశాల్లో భారత ప్రజల సమష్టి స్వరాన్ని వినిపిస్తారని తెలిపింది. ప్రతినిధి బృందంలో యూసఫ్ పేరును చేర్చడంపై అభిషేక్ బెనర్జీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, దేశాన్ని రక్షించడం వంటి జాతీయ భద్రత విషయాలపై తమ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తుందని.. కానీ, తమను సంప్రదించకుండా పఠాన్ను దౌత్యబృందంలో చేర్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒక పార్టీ ఎంపీని ఎంపిక చేసేటప్పుడు ఆ పార్టీతో సంప్రదింపులు జరపాలని కేంద్రానికి సూచించారు. ఈ వ్యాఖ్యలు చేసిన మరునాడే ఆయన పేరును పార్టీ తరపున బృందంలో చేర్చడం గమనార్హం.

పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ దౌత్యయుద్ధం ప్రారంభించింది. ఇందులోభాగంగా మొత్తం 51 మంది నేతలు 7 బృందాలుగా విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ బృందాల్లో పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీలు, మంత్రులు, దౌత్యవేత్తలు ఉన్నారు. ఒక్కో బృందంలో ఒక ముస్లిం నేత గానీ, అధికారి గానీ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 51 మందిలో 31 మంది ఎన్డీయే నేతలు, 20 మంది ఎన్డీయేతర పార్టీల నేతలున్నారు. 'ఒకే లక్ష్యం.. ఒకే సందేశం.. ఒకే భారత్ పేరుతో ఈ పర్యటనలు సాగనున్నాయి.



## ముందుగానే నైరుతి పలకరింపు

అనుకున్న దానికన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చేస్తున్నాయి. మరో నాలుగైదు రోజుల్లో కేరళను నైరుతి పవనాలు తాకనున్నాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. వాస్తవానికి ఇవి ఈనెల 22న అండమాన్, 26న శ్రీలంకను తాకొచ్చని భావించగా.. అందుకు పది రోజుల ముందుగానే శ్రీలంకలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం శ్రీలంక, అండమాన్లో విస్తరించాయి. మే 27 నాటికి కేరళ మీదుగా రుతుపవనాలు ప్రారంభమవుతాయని అంచనా వేసినప్పటికీ.. అంతకంటే ముందుగానే మరో నాలుగైదు రోజుల్లో అత్యంత త్వరగా కేరళను తాకే అవకాశం కనిపిస్తోందని ఐఎండీ మంగళవారం తెలిపింది. ఏటా జూన్ 1 ప్రాంతంలో కేరళను తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి కాస్త ముందుగానే వస్తున్నాయని వెల్లడించింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయువ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది.

గతేడాది మే 30న నైరుతి రుతుపవనాలు రాగా.. 2023లో జూన్ 8న, 2022లో మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మన దేశంలో 52 శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

### అండర్ కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు..

# జ్యోతిని ఎరగా వాడుకున్న పాక్



పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భారత్ అండర్ కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు పాకిస్థాన్ గూఢచర్య సంస్థ 'ఐఎస్ఐ' ఆమెను వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐఎస్ఐ ఐ హ్యాండ్లర్లతో ఆమెతో కోడ్ భాషలో మాట్లాడినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.

అలీ హసన్ అనే ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి మల్హోత్రా వాట్సాప్‌లో చాటింగ్ చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. భారత అండర్ కవర్ ఆపరేషన్స్ గురించి వీరిద్దరూ కోడ్ బాషలో మాట్లాడుకున్నారట. ఒక మెసేజ్‌లో అటారీ సరిహద్దు వద్ద ఎవరైనా అండర్ కవర్ ఏజెంట్లను గుర్తించావా? అని హసన్ ఆమెను అడిగినట్లు దర్యాప్తు అధికారులు నిర్ధారించినట్లు సమాచారం. అటారీ బోర్డర్ చెక్‌పోస్టులో ఎవరికైనా ప్రత్యేక ప్రోటోకాల్ దక్కినట్లు గుర్తించావా అని జ్యోతిని హసన్ అడిగాడు. అలాంటిదేమీ కనిపించలేదని ఆమె చెప్పింది. ఎవరు ప్రోటోకాల్ పొందుతున్నారో గమనించు.. అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు అదే సరైన మార్గం అని హసన్ అనగా... అండర్ కవర్ ఏజెంట్లు అంత తెలివితక్కువ వాళ్లేం కాదని జ్యోతి బదులిచ్చింది.

కోడ్ భాషలో ఉన్న సందేశాన్ని డీ కోడ్ చేసిన తర్వాత వీరి మధ్య సంభాషణను దర్యాప్తు అధికారులు తెలుసుకున్నారు. వీరి చాటింగ్లో 'ప్రోటోకాల్, అండర్ కవర్ అనే పదాలను బట్టి.. భారత నిఘా సమాచారాన్ని దొంగలించేందుకు జ్యోతిని పాక్ 'ఐఎస్ఐ' వినియోగించుకున్నట్లు అర్థమవుతోంది. దీనిపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. జ్యోతి ఉద్దేశపూర్వకంగానే భారత నిఘా సమాచారాన్ని పాక్ ఐఎస్ఐకి ఇవ్వాలనుకుంటోందా? లేకపోతే ఆమెను ఎవరైనా మభ్యపెట్టి గూఢచర్యం కోసం వినియోగించుకుంటున్నారా? అనే దానిపై దర్యాప్త చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

2023లో వైశాఖి ఫెస్టివల్ కోసం జ్యోతి తొలిసారి పాకిస్థాన్‌కు వెళ్లింది. అక్కడే ఆమెకు పాక్ హైకమిషన్ అధికారి దానిష్ తో పరిచయం ఏర్పడింది. అతడితో తనకు ఎలాంటి సంబంధం లేదని తొలుత జ్యోతి బుకాయించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత పొంతనలేని సమాధానాలు ఇస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# అయ్య బాబోయ్.. కి'లేడి'!

### పెళ్లి పేరుతో మోసం.. నగదు, బంగారంతో పరారీ

### 25 మందిని మోసం చేసిన మహిళ

దేశంలో పెళ్లికాని ప్రసాద్‌ల సంఖ్య పెరిగిపోతోంది. ఎదురుకట్నం ఇచ్చి మరీ పెళ్లి చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్న మగాళ్లు ఉన్నారు. పెళ్లి కూతుర్ల కరువును ఆసరాగా చేసుకుని కొంతమంది మోసగత్తెలు దారుణాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో నిత్య పెళ్లి కూతుర్ల మోసాలు తరచుగా బయటపడుతున్నాయి. కొంతమంది అమ్మాయిలు .. డబ్బుల కోసం పెళ్లి చేసుకుని.. అవకాశం దొరకగానే డబ్బు, సొమ్ముతో ఉడాయిస్తున్నారు. ఈ క్రమంలోనే పెళ్లి పేరుతో 25 మందిని మోసం చేసిందో మహిళ, అత్తారింట్లో అమాయకురాలిగా నాటకమాడుతూ వారి ఆస్తులు, నగదుకు సంబంధించిన రహస్యాలను తెలుసుకొనేది. అందరి మెప్పు పొందాక తన గ్యాంగ్ సాయంతో నగదు, డబ్బుతో పరారయ్యేది. ఇప్పటివరకు అనేకమంది జీవితాలతో ఆటలాడిన ఈ కిలేడీని రాజస్థాన్లోని మాధాపూర్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన అనురాధ పాసవాన్ పెళ్లి పేరిట అమాయకులను మోసం చేసేందుకు ఒక గ్యాంగ్‌నే నడుపుతోంది. తానొక ఒంటరి మహిళనని చెప్పుకుంటూ నాటకమాడేది. తనకు ఉద్యోగం చేయని ఒక సోదరుడు ఉన్నాడని.. తాను పేదరాలినని, ఎవరి అండా లేకుండా జీవిస్తున్నానంటూ అందరినీ మభ్యపెట్టేది. తన గ్యాంగ్లోని ఒక వ్యక్తిని పెళ్లికి మధ్యవర్తిగా పంపుతూ సంబంధాలు కుదుర్చుకునేది. కొత్త పేరు, కొత్త ఊరు, కొత్త గుర్తింపు కార్డులతో వివాహాలు చేసుకునేది. పెళ్లి అనంతరం అత్త వారింట్లో అణకువగా, అమాయకురాలిగా నటిస్తూ అందరి మెప్పు పొందేది. ఈ క్రమంలోనే వారి నుంచి ఆస్తులు, నగదు, ఆభరణాల రహస్యాలు తెలుసుకునేది. అదును చూసి ఇంట్లో వారందరికీ ఆహారంలో మత్తు కలిపి తన గ్యాంగ్ సభ్యులతో కలిసి విలువైన వస్తువులు, నగదుతో పరారయ్యేది. ఇప్పటివరకు 25 మందిని బురిడీ కొట్టించింది. రాజస్తాన్‌లోని సవాయ్ మాధాపూర్‌కు చెందిన విష్ణు శర్మను కూడా అలాగే మోసం చేశారు. తాను మోసపోయానని గుర్తించిన అతడు మే 3వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్టింగ్ ఆపరేషన్ చేసి మరీ అనురాధను పట్టుకున్నారు. మిగిలిన గ్యాంగు సభ్యుల్ని కూడా పట్టుకునే పనిలో పడ్డారు. గతంలోనూ అనేక మందిని పాసవాన్ మోసగించినట్లు తెలిసింది.

## ఆయుధాలు మోహరించలేదు

### స్వర్ణ దేవాలయంపై సైన్యం, ఆలయ కమిటీ స్పష్టీకరణ

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ నుంచి వచ్చే ముప్పును ఎదుర్కొనేందుకు అమృత్‌సర్‌లోని సిక్కులకు అత్యంత పవిత్రమైన స్వర్ణదేవాలయం ప్రాంగణంలో గగనతల రక్షణ వ్యవస్థలను ఉంచారని వచ్చిన వార్తలను భారత సైన్యం తోసిపుచ్చింది. అటువంటివి ఏమీ అక్కడ మోహరించలేదని స్పష్టం చేసింది. పాక్ డ్రోన్, క్షిపణి దాడులకు ప్రతిస్పందించేందుకు వీలుగా అక్కడ ఆయుధాలను మోహరించేందుకు నిర్వాహకులు అనుమతి ఇచ్చారంటూ ఓ సైనికాధికారి చెప్పిన నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చింది. స్వర్ణదేవాలయంలో ఎయిర్ డిఫెన్స్ (ఏడీ) తుపాకులు మోహరించినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎటువంటి ఏడీ తుపాకులు లేదా ఇతర ఆయుధ వ్యవస్థలను ఆలయ ప్రాంగణంలో మోహరించలేదని భారత సైన్యం మంగళవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కూడా ఈ విషయంపై స్పందించింది. భారత సైన్యానికి అటువంటి అనుమతి ఏదీ ఇవ్వలేదని పేర్కొంది.

అంతకు ముందు వైమానిక దళ లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ మీడియాతో మాట్లాడుతూ అమృత్‌సర్‌లోని పవిత్ర స్వర్ణ దేవాలయానికి ముప్పు పొంచి ఉందని తాము సమాచారం ఇవ్వగానే అక్కడి పెద్దలు తమకు పూర్తిగా సహకారం అందించారని తెలిపారు. ఆలయ నిబంధలను అనుమతించనప్పటికీ.. ఆయుధాలు తీసుకెళ్లడానికి ఆ ఆలయ ప్రధాన గ్రంథి (గురుద్వార్ పర్యవేక్షకుడు) ప్రత్యేక అనుమతిని ఇచ్చారని చెప్పారు.



## ఖర్చులు తగ్గించుకోండి

**అధికారులకు చైనా ఆదేశం**

చైనా ప్రభుత్వం పొదుపు చర్యలు ప్రారంభించింది. మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది.

ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా పూర్తిగా వెనుకంజలో ఉంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా అక్కడి అధికారులను

## పాక్ కూడా ఉగ్రవాదులను అప్పగించాలి

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు ఏకం కావాలని ఇజ్రాయెల్ లోని భారత రాయబారి జేపీ సింగ్ పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ఆయన మాట్లాడుతూ అమెరికా తరహాలోనే పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులను అప్పగించాలన్నారు. ఇజ్రాయెల్‌లోని ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడులకు 20 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. కానీ, ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఉగ్రవాదంపై మా పోరాటం కొనసాగుతుంది. అలాంటివారు ఎక్కడున్నా వారిని అంతం చేయడంతో పాటు వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తాం. పాకిస్థాన్‌కు భారత్ నీటిని అందిస్తే.. వారు మా దేశంపై ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని భారత ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. అందుకే సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేశామని సింగ్ పేర్కొన్నారు. ముంబయి ఉగ్రదాడులకు సూత్రధారి అయిన తహవ్వుర్ రాణాను అమెరికా ఇటీవల భారత్‌కు అప్పగించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. అమెరికా మాదిరిగా భారత్‌లో ఉగ్రదాడులకు కారణమైన వారిని పాకిస్థాన్ ఎందుకు అప్పగించదని సింగ్ ప్రశ్నించారు. పాకిస్థాన్‌లె ఆశ్రయం పొందుతున్న కరుడుగట్టిన ఉగ్రవాదులు హాఫీజ్ సయీద్, సాజిద్ మీర్, జకీయూర్ రెహ్మాన్ల వంటి ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాద ముప్పును ఎదుర్కొంటున్న దేశాలు దానికి వ్యతిరేకంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

# అందుకు రష్యా సిద్ధంగా లేదు

**యుద్ధం ముగింపుపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ**



యుద్ధం ముగింపునకు తాము సిద్ధంగా ఉన్నామని. అయితే రష్యా అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలకు మద్దతిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాల అధ్యక్షులతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ కాల్ అనంతరం జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.

రష్యా మనసులో ఏముందో మాకు తెలియదు. ఏ నియమాల గురించి మాట్లాడుతోందో తెలియదు. ఈ యుద్ధంలో మేము చాలా కోల్పోయాం. దీన్ని ముగించడం మాకు చాలా ముఖ్యం. అందుకు మేము సిద్ధం. కానీ, రష్యా అందుకు సుముఖంగా ఉన్నట్లు నాకు అనిపించడం లేదు. మేము వారిని నమ్మం. ముందుగా కాల్పుల విరమణకు వారు అంగీకరించాలి. ఆ తర్వాత యుద్ధాన్ని పూర్తిగా ఆపేయాలి. ఇదే మేం కోరుతున్నాం. ఎలాంటి షరతులు లేకుండా ఈ కాల్పుల విరమణను ప్రతిపాదించినందుకు ట్రంప్‌నకు కృతజ్ఞతలు..అని జెలెన్‌స్కీ ఎర్కొన్నారు. రష్యా ఈ హత్యలు ఆపేందుకు సిద్ధంగా లేకుంటే.. దానిపై ప్రపంచ దేశాలు ఆంక్షలు విధించాలని ఈ సందర్భంగా జెలెన్ స్కీ డిమాండ్ చేశారు. మాస్కోపై ఒత్తిడి తీసుకొచ్చి శాంతి నెలకొల్పాలన్నారు.

ఇలాఉంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ దాదాపు 2 గంటల పైనే ఫోన్లో మాట్లాడుకున్నారు. దీని అనంతరం ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌తో కలిసి శాంతి స్థాపనకు అంగీకరించిన ఆయన.. అందుకు పలు నియమాలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. శాంతిస్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్న ఆయన.. అందుకు ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమన్నారు. ఇక, ఈ ఫోన్‌కాల్ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. రష్యా అధ్యక్షుడితో ఫోన్ కాల్ అద్భుతంగా సాగినట్లు తెలిపారు.

## హాంకాంగ్, సింగపూర్, థాయ్‌ల్యాండ్, చైనాలో..
# మళ్లీ విజృంభిస్తున్న కరోనా

ఇంతకు ముందు యావత్ ప్రపంచాన్ని కకావికలం చేసిన కరోనా మహమ్మారి.. కొన్ని దేశాల్లో మళ్లీ ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌ల్యాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. భారత్‌లోనూ కొన్ని కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. సింగపూర్ ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ఏప్రిల్ చివరి వారంలో 14వేల కరోనా కేసులు వెలుగుచూశాయి. అంతకుముందు వారం కూడా దాదాపు 11వేల పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. నిత్యం 100 మంది బాధితులు ఆసుపత్రుల్లో చేరుతుండగా.. ఐసీయూలో చేరికలు మాత్రం అతి స్వల్పంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. థాయ్‌ల్యాండ్‌లోనూ వారానికి వేల సంఖ్యలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. మే రెండో వారంలోనే 33వేల కేసులు రికార్డయినట్లు అంచనా, ఒమిక్రాన్ తరగతికి చెందిన ఎక్స్ సీ వేరియంట్ వల్లే కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అటు హాంకాంగ్ లోనూ కొవిడ్ వ్యాప్తి విపరీతంగా పెరిగింది. చైనాలో కూడా కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు అక్కడి ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఫ్లూ తరహా లక్షణాలతో గత ఐదు వారాలుగా ఆసుపత్రులకు వెళ్తున్న వారి సంఖ్య సాధారణంతో పోలిస్తే రెట్టింపు అయినట్లు తెలిపింది. కేసుల పాజిటివిటీ రేటు 7.8శాతం నుంచి 16శాతానికి పెరగగా.. ఆసుపత్రి చేరికలు 3శాతం నుంచి 6శాతానికి పెరిగినట్లు సమాచారం.

**పెరుగుదలకు కారణమేంటి..?**

ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. స్థానికంగా సీక్వెన్స్ చేసిన కేసుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ కేసులు ఇవేనని పేర్కొంది. ప్రస్తుత కొవిడ్-19 వ్యాక్సిన్లో జేఎన్.1 వేరియంట్‌ను ఉపయోగించినట్లు వెల్లడించింది.

సీజనల్ వాతావరణ పరిస్థితులు, సామూహిక కార్యక్రమాలు, ప్రయాణాలు పెరగడం కేసుల పెరుగుదలకు కారణంగా సింగపూర్ ఆరోగ్యశాఖ పేర్కొంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఇందుకు కారణమని చెప్పింది. కరోనా వైరస్ స్థానిక వ్యాధిగా పరిణామం చెందిందని హాంకాంగ్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు హెర్డ్ ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## గాజాలో ఆగని మరణ మృదంగం



ఇజ్రాయెల్ భారీగా దాడులకు పాల్పడుతుండడంతో గాజాలో మరణమృదంగం మోగుతోంది. ఈ దాడుల్లో భారీ సంఖ్యలో పాలస్తీనియన్లు మృతి చెందుతున్నారు. తాజాగా గాజా స్ట్రిప్ అంతటా సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో 60 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ పేర్కొంది. ఉత్తర గాజాలో పనిచేస్తున్న మూడు ఆసుపత్రులూ తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో క్షతగాత్రులకు చికిత్స అందించడం సమస్యగా మారిందని అధికారులు వాపోయారు. ఇందులో గాజా ప్రజలకు వైద్యం అందిస్తున్న ఇండోనేసియా ఆసుపత్రి కూడా ఉందని తెలిపారు.

గత కొన్ని రోజులుగా ఇజ్రాయెల్.. గాజాపై దాడులను తీవ్రతరం చేసింది. వారంలోనే ఇజ్రాయెల్ దాడుల్లో వేలమంది పాలస్తీనియన్ల ప్రాణాలు పోగొట్టుకొన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్లో చర్చలు జరిపిన అనంతరం నెతన్యాహు మీడియాతో మాట్లాడుతూ.. గాజా మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకుంటామని వెల్లడించారు. దౌత్య కారణాలకు లోబడి గాజాలో క్షామాన్ని నివారించాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. మా పోరాటం తీవ్రస్థాయిలో ఉంది. మేం పురోగతి సాదిస్తున్నాం అని టెలీగ్రామ్ వేదికగా నెతన్యాహు ఒక వీడియోను పోస్టు చేశారు.

## 14వేలమంది చిన్నారులకు మృత్యుగండం

**మానవతా సాయంపై ఇజ్రాయెల్ ఆంక్షలు**



ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తిగా క్షీణదశకు చేరుకున్నాయి. అక్కడి ప్రజల జీవనం ప్రశ్నార్థంగా మారింది. ఇప్పటికే గాజును అన్ని వైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్ పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికి అనుమతిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మానవతా సాయానికి అడ్డంకులు ఇలాగే కొనసాగితే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. 11 వారాల క్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ నిర్బంధించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యూకే ఒత్తిడి చేయడంతో పరిమిత స్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. చిన్నారులతో సహా గాజా వాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. అక్కడి పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. వారికి మరింత సాయం అవసరం. లేదంటే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మృత్యువాత పడే అవకాశం లేకపోలేదు. అక్కడున్న చిన్నారులు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐరాస ప్రతినిధి టామ్ ప్లేచర్ హెచ్చరించారు.



# డ్రాగన్‌లో విద్యాబాలన్

ప్రశాంత్ నీల్ -ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న 'డ్రాగన్' సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. తాజాగా సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం -బాలీవుడ్ హీరోయిన్ విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తోందని. పైగా ఆమె ఓ పోలీస్ ఉన్నతాధికారి పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. సహజంగా ప్రశాంత్ నీల్ క్యారెక్టర్స్ పవర్‌ఫుల్‌గా ఉంటాయి. మరి విద్యాబాలన్ పాత్రను ఎలా డిజైన్ చేశాడో చూడాలి. 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్‌నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలున్నాయి. ఆ మధ్య ఈ సినిమా గురించి ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ.. ఆడియన్స్ ఊహించని స్థాయిలో ఈ మూవీని తీస్తున్నాను. ఎన్టీఆర్‌పై అభిమానంతో సినిమా చేస్తున్నాను అని చెప్పుకొచ్చాడు. మొత్తానికి భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'ప్రశాంత్ నీల్ -ఎన్టీఆర్' సినిమా గురించి నిత్యం ఏదొక రూమర్ వినిపిస్తూనే ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నారు.

బ్లో అప్

భాగ్యశ్రీ బోర్సే





# ఆ హగ్.. మార్ఫింగ్

తాను యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీని హగ్ చేసుకున్నట్టుగా కనిపించే ఫొటోపై నటి ప్రీతి జింటా స్పందించారు. అది మార్ఫింగ్ చేసిన ఫొటో అని క్లారిటీ ఇచ్చారు. వాస్తవం తెలుసుకోకుండా.. అదే మార్ఫింగ్ ఫొటోని ఉపయోగిస్తూ ఓ వెబ్సైట్ దానిపై వార్త రాయడంపై షాక్ అయ్యానని పేర్కొన్నారు. ఈనెల 18న రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రీతి.. వైభవ్‌ను హగ్ చేసుకున్నారంటూ కొందరు నెట్టింట ఫొటో పోస్టు చేశారు. అదే విషయాన్ని ఓ గుజరాతీ వెబ్‌సైట్ ప్రచురించగా నటి రియాక్ట్ అయ్యారు. మరోవైపు, పంజాబ్ కింగ్స్ సహ యజమాని అయిన ప్రీతి.. ప్రత్యర్థి జట్టు సభ్యుడు వైభవ్‌తో అలా ఎందుకు ప్రవర్తిస్తారనే చర్చ జరిగినా.. టెక్నాలజీ 'మాయ' అని తేలిపోయింది. అదే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టీమ్ 11ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది.

# రాశీఖన్నాకు గాయాలు



ప్రేక్షకులకు వినోదాన్ని పంచడం కోసం తెరవెనక నటీనటులు ఎంతో కష్టపడుతుంటారు. షూటింగ్ సమయంలో అయ్యే గాయాలను కూడా లెక్క చేయరు. తాజాగా నటి రాశీఖన్నాకు ఓ షూటింగులో గాయలయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ ఆమె పోస్ట్ పెట్టారు. 'కథ డిమాండ్ చేస్తే.. గాయాలను కూడా లెక్క చేయకూడదు. మనమే ఒక తుపాను అయినప్పుడు మనల్ని ఏ పిడుగు ఆపలేదు' అని క్యాప్షన్ పెడుతూ కొన్ని ఫొటోలు షేర్ చేశారు. అందులో ఆమెకు చిన్నచిన్న దెబ్బలు తగిలినట్లు కనిపిస్తున్నాయి. 'ఫర్జీ 2' షూటింగులో గాయాలయ్యాయా? అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. షాహిద్ కపూర్, రాశీఖన్నా, విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'ఫర్జీ'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా విడుదలైన ఈ సిరీస్ ఓటీటీలో రికార్డులు సృష్టించింది. దీని సీజన్ 2 కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల దీని చిత్రీకరణ ప్రారంభమైనట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో రాశీఖన్నాకు ఈ సిరీస్ షూటింగులోనే గాయాలైనట్లు అభిమానులు భావిస్తున్నారు.

# ఆర్థిక ఇబ్బందుల కారణంగానే




సినిమాలతోపాటు మోటారు రేసింగ్‌లకు అజిత్ ప్రాధాన్యం ఇస్తారనే విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో చిన్ననాటి విషయాలు గుర్తుచేసుకున్నారు. తనకిష్టమైన మోటారు రేసింగుకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా తల్లిదండ్రులు మద్దతు ఇవ్వలేకపోయారన్నారు. "నాకు ఎంతో ఇష్టమైన రేసింగుకు అయ్యే ఖర్చును తల్లిదండ్రులు భరించలేకపోయారు. కానీ.. వారు నా ఇష్టాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు. అలాంటి అమ్మానాన్నలు ఉన్నందుకు అదృష్టవంతుడిని. రేసింగ్‌వైపు వెళ్లాలని అనిపిస్తోందని చెప్పగానే మా నాన్న చెప్పిన మాటలు ఇంకా గుర్తున్నాయి. 'ఇది చాలా ఖరీదైన ఆట. నేను నీకు సాయం చేయలేకపోవచ్చు. కానీ.. నువ్వే స్పాన్సర్లను వెతుక్కొని కొనసాగించు. పూర్తిగా సహకరిస్తాం' అని చెప్పారు. డిగ్రీ పూర్తి చేయమని లేదంటే ఏదైనా పని చేసుకుంటూ రేసింగులో పాల్గొనాలని సూచించారు. సమయం వృథా చేయొద్దని కోరారు. నేను రెండోదాన్ని ఎంచుకున్నాను. పని చేసుకుంటూ రేసింగులో పాల్గొనడం ప్రారంభించాను" అన్నారు.



# 21న 'అసుర హననం' సాంగ్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు' రిలీజ్‌కి దగ్గర పడుతుండటంతో.. హైప్ పెంచుతున్నారు. ఈ సినిమాను దర్శకుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేయగా, హిస్టారికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండటంతో సాంగ్స్‌పైనా మంచి బజ్ క్రియేటైంది. ఇప్పటికే సినిమానుంచి రెండు పాటలను మేకర్స్ రిలీజ్ చేశారు. మూవీలోని మూడో పాటగా 'అసుర హననం' అనే పవర్‌ఫుల్ సాంగ్‌ను మే 21న రిలీజ్ చేస్తున్నారు. ఈ పాటకు సంబంధించిన ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్ చేశారు. ఇందులో కీరవాణి దగ్గరికి పవన్ కళ్యాణ్ వెళ్లడం.. 'అసుర హననం' పాటకు సంబంధించి వారు చర్చించడం.. ఇప్పటికే తాను ఈ పాటను 50సార్లు విన్నట్లుగా పవన్ తెలపడం మనకు వీడియోలో కనిపిస్తుంది. మొత్తానికి పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో పాట కంపోజిషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ భావిస్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, బాబీ డియోల్ విలన్ పాత్రలో నటిస్తున్న సినిమాను ఏఎం రత్నం నిర్మిస్తున్నారు.

# మూడోవ్యక్తే కారణం?

కోలీవుడ్ నటుడు జయం రవి, ఆయన సతీమణి ఆర్తి కొన్ని రోజులుగా ఒకరిపై మరొకరు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆర్తి తాజాగా మరో పోస్టు పెట్టారు. తాము విడిపోవడానికి కారణం మనీ, పవర్ లాంటివికాదని, మూడో వ్యక్తే కారణమన్నారు. తాను ఈ విషయాన్ని ఊహించి చెప్పడం లేదని, తనవద్ద ఆధారాలున్నాయని తెలిపారు. గాయని కెనీషాతో జయం రవి రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో రూమర్స్ వచ్చాయి. వారిద్దరూ కలిసి ఇటీవల ఓ పెళ్లి వేడుకకు హాజరకావడం వార్తలకు బలాన్నిచ్చింది. సంబంధిత ఫొటోలు బయటకు రాగా.. ఆర్తి తొలిసారి స్పందిస్తూ ఎమోషనల్ పోస్టు పెట్టారు. భార్యనుంచి తాను విడాకులు తీసుకుంటున్నట్టు గతేడాది జయం రవి ప్రకటించారు. అయితే, తనను సంప్రదించకుండానే ఆయన విడాకుల విషయం ప్రకటించారని ఆర్తి ఆరోపించారు. ఈ క్రమంలోనే వీరిద్దరూ గతేడాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం వీరి విడాకుల కేసు విచారణ దశలో ఉంది.

